www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 173 బుధవారం, మార్చి 18, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



# మీ సాయం మాకక్కర లేదు..

**అమెరికా చాలా శక్తివంతమైన దేశం**

**హర్మోజ్ జలసంధి వ్యవహారం చూసుకుంటాం**

**మిత్ర దేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక**

**వాషింగ్టన్,మార్చి17 :** హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. 'మాకు ఎవరి అవసరమూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు. మిగతా2లో...

# అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం

**సిఎం రేవంత్‌ను తీసుకు వస్తా..**

**కెసిఆర్‌ను మీరు తీసుకు రావాలి**

**మండలిలో మహేశ్ గౌడ్ ఆవేశపూరిత ప్రసంగం**



**హైదరాబాద్,మార్చి 17 :** అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం..అందుకు మీరు సిద్దమేనా అంటూ శాసన మండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ చేశారు. మొయినాబాద్ ఫామ్ హౌజ్ డ్రగ్స్ కేసు సిగ్గు చేటని, బిఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. గత పదేళ్లలో గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలు విస్తృతంగా వ్యాపించాయని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులందరూ డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తాను డ్రగ్ టెస్టుకు సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తానని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిద్ధమా? అని మహేష్ గౌడ్ సవాల్ విసిరారు. 'మీరు మీ నాయకుడిని డ్రగ్స్ టెస్టుకు తీసుకురండి. మిగతా2లో...

# కెటిఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు

- **గత ప్రభుత్వ పాపాలను మరచి మాట్లాడొద్దు**
- **మేం చేశామో లెక్కలతో సహా వివరిస్తామన్న భట్టి**



**హైదరాబాద్,మార్చి 17:** గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ మాట్లాడుతున్నంత సేపు మంత్రులు పలు అంశాల్లో తిప్పి కొట్టారు. గత హయాంలో చేసిన తప్పులు మరచి, ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే లక్ష్యంగా చేసుకున్నా రని అన్నారు. చేస్తున్న అభివృద్ధిని అభినందించి, తగిన సూచనలు చేస్తే మంచిదని అన్నారు. కేటీఆర్ దారి తప్పి మాట్లాడుతున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. 'పదేళ్లు అధికారంలో ఉండి మహిళా సాధికారతను గాలికి వదిలేశారు. మీ ఇంటి ఆడబిడ్డపై మీకు ఏ గౌరవం ఉందో రాష్ట్రమంతా చూస్తోంది. కానీ రాష్ట్ర మహిళల మిగతా2లో...

# కాంగ్రెస్ గ్యారెంటీలకు.. ప్రభుత్వానికి జీరో వాల్యూ

**సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది..?**

**సిఎం సంతకానికే దిక్కులేకపోతే ఎలా..?**

**ఎక్కడ పోయిందో సిట్ ద్వారా వెతికి పట్టండి**

**ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది నిజం కాదా..?**

**గత గవర్నర్ ప్రసంగాలకు..నేటికి ఏం తేడా..?**

**గవర్నర్ ప్రసంగంలోనే తప్పులు దొర్లితే ఎలా..?**

**ఐటి సెక్రటరీ ఎవరో వారిని తొలగించండి**

**420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుంది**

**ధన్యవాద తీర్మానంపై ఎందుకు ధన్యవాదాలు తెలపాలి**

**తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ విసుర్లు**



**హైదరాబాద్,మార్చి 17 :** తెలంగాణ శాసన సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం నడిచింది. చర్చలో కెటిఆర్ మాట్లాడుతుండగా పలు సందర్భాల్లో మంత్రులు ఆయన ప్రసంగానికి అడ్డుపడ్డారు. ఈ క్రమంలో నేనే రాజు.. నేనే మంత్రి' అని మిడిసిపడ్డ వారు సంపద మూటగట్టుకు పోలేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల హామీ దస్త్రంపై సీఎం సంతకం చేశారని 2023 నాటి గవర్నర్ ప్రసంగంలో ఉంది. ఏళ్లు గడిచినా సీఎం సంకల్పం, చిత్తశుద్ధి ఏమైంది?తొలి క్యాబినెట్‌లోనే ఆరు హామీలకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. బహిరంగ వేదికపై సీఎం సంతకం చేసిన దస్త్రం ఏమైందన్నారు. సీఎం ఫైల్‌కే దిక్కు లేకపోతే కాంగ్రెస్ మిగతా2లో...

రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో

# కీలక నిర్ణయం

- విచారణకు సిట్ ఏర్పాట్లు చేస్తూ ప్రభుత్వం ఆదేశం
- చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు



2లో

# అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం

**కాబూల్ ఆస్పత్రిపై**

**పాక్ వైమానిక దాడి**

**దాడిలో 400 మంది**


**మృత్యువాత**

**మంటల్లో చిక్కుకున్న**

**ఆస్పత్రి భవనం**

**దాడి ఘటనను**

**తోసిపుచ్చి పాక్ ప్రభుత్వం**



**కాబూల్, 17 :** అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి చేసిందని.. ఈ దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలాఉంటే.. అఫ్గాన్ మిగతా2లో...

జర్నలిస్టుల సంక్షేమానికి

# కట్టుబడి ఉన్నాం

- ఇఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**హైదరాబాద్,మార్చి 17 :** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, సేవాభావం, మానవత్వానికి ప్రతీకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ , తెలం గాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మిగతా2లో...

# లోక్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు

**- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన గవర్నర్**



**హైదరాబాద్,మార్చి 17 :** తెలంగాణ లోక్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. గవర్నర్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆహుతులను స్వయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇక్కడికి విచ్చేసిన విశిష్ట అతిథులకు, ఆహ్వానితులకు, లోక్ భవాని పరివార్ సభ్యులకు మరియు కళాకారులకు పేరు పేరున నాహృదయపూర్వక నమస్కారములు అని అన్నారు. మీ అందరికీ శ్రీ 'పరాభవ' నామసంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ నూతన సంవత్సరం మీ కుటుంబాల్లో ధన, ఆరోగ్య, సంతోషాలను నింపాలని కోరుకుం టున్నట్లు వెల్లడించారు. అరవై ఏళ్ల కాలచక్రంలో 'పరాభవ' 40 వ సంవత్సరం.. పరాభవ అంటే.. మిగతా2లో...

# దత్తత తీసుకున్నా..3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

**పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే**

**పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం**

**ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు**



**న్యూఢిల్లీ,మార్చి 17:** ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మూడు నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న బిడ్డను ఒక మహిళ దత్తత తీసుకుంటే.. ఆమెకు ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని తీర్పులో పేర్కొంది. ఆ బిడ్డ వయసుతో సంబంధం లేకుండా ఆ తల్లికి 12 వారాల సెలవు పొందడానికి అర్హత మిగతా2లో...

# అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

నేను మా సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తాను' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో గత రెండేళ్లుగా డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటీవల డ్రగ్స్ కేసులో బీఆర్ఎస్‌కు చెందిన ఒక నాయకుడు పట్టుబడిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆ పార్టీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రశ్నించారు. ప్రజలకు, ముఖ్యంగా యువతకు సరైన సందేశం ఇవ్వాల్సిన బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. డ్రగ్స్ సమస్యపై శ్వేతపత్రం విడుదల చేయాలని కూడా కోరారు. డ్రగ్స్ కేసుల్లో ఎంత పెద్దవారైనా వదిలే ప్రసక్తే లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులకు బీ-ఫారమ్ ఇచ్చే ముందు డ్రగ్స్ టెస్టులు చేయాలని సూచించారు. కొందరు నాయకులు డ్రగ్స్ వ్యాపారంలో నేరుగా పాల్గొంటున్నారనే ఆరోపణలు కూడా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. గాంధీ విగ్రహం అంశంపై ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించా రు. మూసీ నది పరిస్థితిపై కూడా స్పందిస్తూ.. అభివృద్ధి లేకపోతే పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రానికి, దేశానికి సేవ చేసిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం తాత్కాలికమేనని, ప్రజలు వాస్తవాలను గుర్తిస్తారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వంద సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ గ్యారెంటీలకు..ప్రభుత్వానికి జీరో వాల్యూ

(మొదటి పేజీ తరువాయి)

మాటలు ఎవరు నమ్ముతారని, మాయమైన దస్త్రం కోసం సిట్ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీ వెళ్లి నిధులు తెస్తారనుకుంటే.. నిధులు ఇచ్చి వస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. ప్రజల జీవితాల్లో వెలుగులేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం డిజాస్టర్ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎగనామాలు.. పంగనామాలు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల కోసం కోటి 25 లక్షల మంది చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు. గ్యారంటీ కార్డులు బాకీ కార్డులుగా మారి వెక్కిరిస్తున్నాయని అన్నారు. ఇండియా క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ గెలిచింది.. అదే 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చారాణా పని చేసి.. బారాణ చేసినట్లుగా చెప్పుకుంటుందని అన్నారు. నేనే రాజు.. నేనే మంత్రి అని మిడిసి పడితే మూటకట్టుకుని పోతారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి సంతకం చేసిన ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీలో ముంచుతున్న ఇండ్లకు జీరో వాల్యూ కాదు..



రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేసిన తొలి సంతకానికి జీరో వాల్యూ అని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులకు, డిక్లరేషన్లకు ప్రజల్లో జీర వాల్యూ అని అన్నారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే కర్ణుడిని అని చెప్పుకంటున్నాడని.. ఆయన ఎన్నికల ముందు దానకర్ణ.. ఇప్పుడు కుంభకర్ణ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ల కోసం ఢిల్లీ నుంచి విమానాలు వేసుకుని వచ్చారని.. కానీ వాటిని అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ఇక తెలంగాణ ప్రజల సొమ్మును పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రచారం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నరేండ్లలో రెండున్నర లక్షలు అందుకున్న కుటుంబాన్ని చూపించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని అడిగారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైందని నిలదీశారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని మండిపడ్డారు. గ్యారంటీలు, హామీల అమలు విషయంలో ఎందుకింత నిర్లక్ష్యమని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వలేదని నిండు సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పలేదా అని అడిగారు. పదే పదే అబద్ధాలు వల్లె వేస్తే లాభం ఎవరికి అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరనింద ఆత్మస్తుతి మానుకోవాలని హితవుపలికారు. మోసాల కాలంలో నిజాలు చెప్పడమే అతి పెద్ద విప్లవం కాదా అని వ్యాఖ్యానించారు. ఇకపోతే 2023లో ఐటీ ఉద్యోగుల సంఖ్య 9.46లక్షలు. తాజాగా గవర్నర్ ప్రసంగంలో ఆ సంఖ్య 9.39లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 7వేల ఉద్యోగాలు తగ్గాయనేది వాస్తవమా? కాదా? ఉద్యోగాలు ఎందుకు తగ్గాయి? బీఆర్ఎస్ హయాంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తక్కువగా వచ్చినా రాష్ట్రాన్ని దీటుగా నిలబెట్టాం. మనది కేంద్రంపై ఆధారపడే రాష్ట్రం కాదని కేటీఆర్ అన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మహిళా సంఘాలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. 'రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు జీవో చూపించండి. ఇక్కడే రాజీనామా చేసి నేను వెళ్లిపోతాను' అంటూ సవాల్ విసిరారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించవద్దంటూ డిప్యూటీ సీఎంకు సూచించారు. భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు అబద్ధ మని.. రాష్ట్రంలోని మహిళలంతా చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నది తప్పు మాట అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలని సినిమా చూపించిందే కాంగ్రెస్ అని.. సోనియా గాంధీని బలిదేవత

# అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది. కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది. అఫ్ఘానిస్థాన్ చెప్పేదాంట్లో నిజాలు లేవంది. ఇదిలావుంటే పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ దేశాల మధ్య ఘర్షణలు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరుపక్షాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని.. పాక్ సైనికులు జరిపిన కాల్పుల్లో నలుగురు అఫ్ఘాన్ సైనికులు చనిపోయినట్లు ఆ దేశాధికారులు చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కాబుల్‌లోని ఆస్పత్రిపై వైమానిక దాడికి పాల్పడినట్లు అఫ్ఘాన్ ఆరోపించింది.'కాబుల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌పై పాక్ వైమానిక దళం దాడి చేసింది. ఈ దాడిలో భారీ ప్రాణ నష్టం జరిగింది. చాలా మంది గాయపడ్డారు. పాకిస్థాన్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనికి తగిన గుణపాఠం చెబుతాం' అని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. అఫ్ఘానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో.. ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియోలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాబూల్‌లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవారం రాత్రి 9 గంటలకు పాక్ వైమానిక దాడి జరిపిందని అఫ్ఘానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు. దాడుల్లో 400 మంది వరకు మరణించారని.. సుమారు 250 మంది గాయపడ్డారని చెప్పారు. వైమానిక దాడులతో ఆస్పత్రి భవనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని.. వాటిని అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దాడిలో మాదక ద్రవ్యాలకు బానిసలైన వారి చికిత్స కోసం ఉపయోగిస్తున్న పరికరాలు చాలా వరకు ధ్వంసమయ్యాయని అఎ÷-గాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి షరాఫత్ జమాన్ తెలిపారు. మృతుల్లో ఎక్కువగా రోగులే ఉన్నారని పేర్కొన్నారు. కాగా, పాక్ దాడిని ఆఎ÷-గానిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తీవ్రంగా ఖండించారు.

# కెటీఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

గౌరవంపై చిన్న చూపు వద్దు. రాష్ట్రాన్ని అభాసుపాలు చేయాలనే ఆలోచన మంచిది కాదని భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ది చేకూరుతుందనేది లెక్కలతో చెబుతామని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని వివరించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'మీలా మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకుండా వదల్లేదు. మూడు ఎకరాలు ఇస్తామని ఇవ్వకుండా వదిలేయలేదు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేయలేదు. మీరు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనే ఈ పనులన్నీ చేస్తున్నాం' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

సంయుక్త ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలో అట్టడుగు వర్గాల గొంతుకగా నిలిచే జర్నలిస్టులు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అక్రిడిటేషన్ కమిటీలో జర్నలిస్టుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అలాగే ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో కూడా సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో కానీ అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటులో కానీ జర్నలిస్టుల అందరి సలహాలు సూచనలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో తెలం గాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, సుల్తాన్ ఉల్ ఉలూమ్ విద్యాసంస్థల సెక్రటరీ జఫర్ జావేద్, పిస్తా హౌస్ సీఈఓ ఎం.ఏ. మజీద్, టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కె. విరాహత్‌అలీ, ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, టీయూ డబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎం.ఏ. మజీద్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మీ సాయం మాకక్కర లేదు..

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ పేర్కొన్నారు. ఇక ట్రంప్ అభ్యర్థనను జర్మనీ నిర్ద్వంద్వంగా తోసి పుచ్చింది. యుద్ధం ప్రారంభించే ముందు అమెరికా గానీ ఇజ్రాయెల్ గానీ తమను సంప్రదించలేదని జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు కొన్ని చట్టపరమైన పరిమితులు ఉన్నాయని చెప్పారు. ఐక్యరాజ్య సమితి, ఐరోపా సమాఖ్య, నాటో నుంచి తమకు అనుమతులు లేవని చెప్పారు. ఇరాన్ విషయంలో నాటో దేశాల నుంచి తాను ఆశించిన స్పందన లేకపోవడంతో ట్రంప్ గతంలోనూ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమిలో భాగమైనా కూడా వారు అమెరికాకు సాయం చేసేందుకు ముందుకు రావట్లేదని అన్నారు. సమిష్టి రక్షణ బాధ్యతను పట్టించుకోవట్లేదని విమర్శించారు. హోర్ముజ్ జలసంధిని పట్టించుకోకపోతే నాటో దేశాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కూడా హెచ్చరించారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడికి యుద్ధ నౌకలను పంపాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్ర దేశాలతో పాటు చైనా తోసిపుచ్చాయి. నాటో కూటమి కూడా ముందుకురాలేదు. ఈ దేశాలు నౌకలను పంపినా, పంపకపోయినా అన్ని విషయాలను గుర్తుంచుకుంటామని ట్రంప్ బెదిరింపు ధోరణిలో మాట్లాడిన సంగతి తెలిసిందే. తన చైనా పర్యటననూ వాయిదా వేసుకుంటానని హెచ్చరించారు.

# లోక్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

మనలోని అహంకారాన్ని, చెడు ఆలోచనలను ఓడించి, విజయానికి పునాది వేసేదని అర్థం. ఈ సంవత్సరం మనందరి అభ్యున్నతి సంవత్సరంగా మారుతుందని నా విశ్వాసం అని గవర్నర్ శుక్లా ఆకాంక్షించారు. మన తెలంగాణ రాష్ట్రం మరియు దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. గత అనుభవాల నుండి నేర్చుకుంటూ, మరింత నిబద్ధతతో, సేవాభావంతో మన లక్ష్యాల వైపు అడుగులు వేయాలి. ఉగాది అంటేనే కొత్త శకం. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి మన జీవితంలోని కష్ట సుఖాల కలయికను సూచిస్తుంది. ఈ ఏడాది రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలతో తెలంగాణ కళకళలాడాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ విషయంలో స్పీకర్‌దే తుది నిర్ణయమని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జీవన్‌రెడ్డిని పార్టీ ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదన్నారు. బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత కేసీఆర్ రావాలని కోరారు. కేసీఆర్ అనుభవం అసెంబ్లీకి అవసరం. మంత్రుల మార్పులు, చేర్పుల్లో సీఎంకే పూర్తి స్వేచ్ఛ ఉందని శ్రీధర్‌బాబు అన్నారు.

# దత్తత తీసుకున్నా..3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని స్పష్టం చేసింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని వ్యాఖ్యానించింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్నబిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని పేర్కొంది. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం.. 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఈ క్రమంలో పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయ స్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతృత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితృత్వ సెలవులు కల్పించాలని సూచించింది. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి చట్టాలు అవసరమని సుప్రీం పేర్కొంది. పితృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేసేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రానికి సూచించింది. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇక మూడు నెలలలోపు వయసున్న పిల్లల్ని దత్తత తీసుకున్న మహిళలకు మాత్రమే 12 వారాల మాతృత్వ సెలవులను కేటాయించడం సరికాదని కూడా సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు సోషల్ సెక్యూరిటీ కోడ్-2020లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది.

# రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో కీలక నిర్ణయం


- విచారణకు సిట్ ఏర్పాట్లు చేస్తూ ప్రభుత్వం ఆదేశం
- చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు



హైదరాబాద్,మార్చి 17 : రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ వ్యవహారంపై సిట్ విచారణ చేయనుంది. దుబాయ్ లింకులు, డ్రగ్స్ దందా, నమిత్ శర్మ రియల్ వ్యాపారాలు తదితర అంశాలపై సిట్ విచారణ జరపనుంది. ఈ డ్రగ్స్ కేసులో వీటిని ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు? ఈ పార్టీలో పాల్గొనేందుకు వచ్చిన వ్యాపారులు ఎవరు? వారికి మీకు ఉన్నా లింకులు, దుబాయ్ లింకులు తదితర అంశాలపై పలు కోణాల్లో విషయాలను రాబట్టేందుకు ఈ సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి సిట్ నివేదికను అందించనుంది. మొయినాబాద్‌లోని పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌పై ఆదివారం పోలీసులు అకస్మికంగా దాడి చేశారు. ఈ సమయంలో న్యూఢిల్లీకి చెందిన నమిత్ శర్మ.. కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. వారిని చుట్టిముట్టారు. ఈ సందర్భంగా 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. వారిలో పలువురికి పాజిటివ్ వచ్చింది. వారిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ సైతం ఉన్నారు. ఆయనకు కూడా డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చింది. అలాగే పైలట్ రోహిత్ రెడ్డికి పాజిటివ్ వచ్చింది. ఈ నేపథ్యంలో వీరిద్దరికి వారి వారి పార్టీల నుంచి నోటీసులు అందాయి. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలంటూ వారికి ఆయా పార్టీలు స్పష్టం చేశాయి. అప్పటి వరకు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొన్నాయి.

# తాళ్లచెరువు కట్ట పై వీధి లైట్లు ఏర్పాటు చేయాలి




International Human Rights Organization
(In Co-operation With United Nations & International Bar Association)
IHRO Regd. No. 2719/09
Headquarters: F-301, Ashiana Building Lane 7, Pandav Nagar, New Delhi - 110091
Address: 27-413, IndiraColony, GandhiNagar, Wanaparthy Town & District.
Phone No: 9010932264, 9346977587, E-mail: gtshyam01970@gmail.com
Ref. No:
Date: 17/03/26
Time: 11:55 AM

గౌరవ మున్సిపల్ కమిషనర్ వనపర్తి గారికి
వనపర్తి జిల్లా.

విషయం: వనపర్తి పట్టణంలోని తాళ్లచెరువు కట్ట పై గత రెండు వారాలుగా లైట్లు పనిచేయకపోవడం వల్ల ప్రజలకు కలుగుతున్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే మరమ్మత్తులు చేయుటకు – విజ్ఞప్తి.

కమిషనర్ గారు,

వనపర్తి పట్టణ కేంద్రంలో ఉన్న తాళ్లచెరువు కట్ట పై రెండు వారాలుగా దాదాపు 20 వీధి లైట్లు రాత్రి సమయంలో వెలగకపోవడం వల్ల ఆ ప్రాంతమంతా చిమ్మ చీకటిగా మారింది. ఈ పరిస్థితి కారణంగా ప్రతిరోజూ ఆ మార్గంలో ప్రయాణించే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకించి సిసి రోడ్డు ప్రక్కన చెట్ల పొదలు అధికంగా ఉండటం వల్ల విషసర్పాలు మరియు ఇతర ప్రమాదకర జీవులు బయటకు రావడం వల్ల ప్రజలకు ప్రాణాపాయం కలిగే పరిస్థితి ఏర్పడింది. రాత్రి సమయంలో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఆ మార్గంలో వెళ్లేందుకు భయపడుతున్నారు.

కావున ప్రజల భద్రత మరియు సురక్షితంగా రాకపోకలు సాగించుట అనేది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవన హక్కులో భాగమైన మౌలిక బాధ్యతగా ప్రభుత్వ సంస్థలపై ఉంటుంది. అలాగే తెలంగాణ మున్సిపాలిటీ చట్టం, 2019 ప్రకారం పట్టణ పరిధిలో వీధి దీపాలు, రహదారి భద్రత వంటి ప్రాథమిక సౌకర్యాలను కల్పించడం మున్సిపాలిటీ యొక్క విధిగా పేర్కొనబడింది.

అందువల్ల పై విషయాన్ని గమనించి, తాళ్లచెరువు కట్ట పై పనిచేయకుండా ఉన్న వీధి విద్యుత్ దీపాలను వెంటనే మరమ్మత్తు చేసి లేదా కొత్త లైట్లు ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి ప్రజలకు భద్రత కల్పించవలసిందిగా అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ తరపున వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాము.

"మీరు తక్షణ చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడుతారని ఆశిస్తున్నాము."

ధన్యవాదాలతో:
1. జి.టి. శ్యామ్, IHRO స్టేట్ సెక్రెటరీ
సెల్: 90109 32264
2. గద్వాల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు
3. గోర్ల శైలన్ కుమార్, జనరల్ సెక్రెటరీ

Office of the Wanaparthy Municipality
Dated: 17/03/2026

**వనపర్తి, మార్చి 17 (పీపుల్స్ న్యూస్) :** వనపర్తి పట్టణ కేంద్రంలో ఉన్న తాళ్లచెరువు కట్ట పై గత 2 వారాలుగా దాదాపు 20 వీధి లైట్లు రాత్రి సమయంలో వెలగకపోవడం వల్ల ఆ ప్రాంత మంతా చిమ్మ చీకటిగా మారింది, స్థానికుల సమాచారం మేరకు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ – వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం రాత్రి సంస్థ రాష్ట్ర కార్యదర్శి జి.టి. శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షులు గద్వాల ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోర్ల శైలన్ కుమార్ లు పరిశీలించారు. ఈ పరిస్థితి కారణమైన విద్యుత్ సౌకర్యం లేకపోవడం ద్వారా ప్రతిరోజూ ఆ మార్గంలో ప్రయాణించే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనంతరం తాళ్లచెరువు కట్ట పై పనిచేయకుండా ఉన్న వీధి విద్యుత్ దీపాలను వెంటనే మరమ్మత్తు చేసి కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని వనపర్తి మున్సిపల్ కమిషనర్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ప్రజలకు భద్రత కల్పించవలసిందిగా అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ తరపున విజ్ఞప్తి చేశారు.

# సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందజేసిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావు పేట, మార్చి 17 (పీపుల్స్ న్యూస్) :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నందు అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన అనారోగ్య బాధితుల నుంచి వచ్చిన 65 ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను మంగళవారం సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే .జారె ఆదినారాయణ అందజేశారు.

# ఇఫ్తార్ విందులు ఐక్యతకు ప్రతీకలు

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి









**పటాన్ చెరు , మార్చి 17 (పీపుల్స్ న్యూస్) :** రంజాన్ పవిత్ర మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు ఐక్యతకు ప్రతీకలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఈద్గాలో సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు విరమించారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ముస్లింల ఆర్థిక అభ్యున్నతి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ ప్రోటెమ్ చైర్మన్ భూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు. మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "డ్యూటీ మీట్‌లో మెరిసిన కానిస్టేబుల్ అశోక్... సీపీ చేతుల మీదుగా ఘన సత్కారం!"

### -- ప్రత్యేకంగా అశోక్‌ను అభినందించిన బాలానగర్ జోన్ డీసీపీ రితి రాజ్



**బాలానగర్ : మార్చి 17 ( పీపుల్స్ న్యూస్) :** నగరంలో ఇటీవల నిర్వహించిన సైబరాబాద్ పోలీస్ డ్యూటీ మీట్‌లో బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ అశోక్ అద్భుత ప్రతిభ కనబరిచి మూడో స్థానం సాధించారు. వివిధ విభాగాల్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ విశేష గుర్తింపు పొందారు.మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ డా. రమేష్ రెడ్డి అశోక్‌ను ప్రత్యేకంగా అభినందించి నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిభను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డీసీపీ ముత్యం రెడ్డి, సీటీసీ ఏసీపీ గంగారాం తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం బాలానగర్ సీఐ నర్సింహా రాజుతో కలిసి కానిస్టేబుల్ అశోక్, బాలానగర్ జోన్ డీసీపీ రితి రాజ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీపీ అశోక్‌కు నగదు పురస్కారం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీసులు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం ఉండాలన్నారు. నేర పరిశోధనలో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి గౌరవించడం ద్వారా ఇతర సిబ్బందిలో కూడా ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు.

# పవిత్ర రంజాన్ పర్వదినానికి ముస్లిం సోదరులకు తెలంగాణ ప్రభుత్వ కానుకలు

### -- బాలానగర్ రాజు కాలనీ మసీదు వద్ద ఘనంగా "రంజాన్ తోఫా" పంపిణీ చేసిన బండి రమేష్




**బాలానగర్ : మార్చి 17 ( పీపుల్స్ న్యూస్) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలానగర్ డివిజన్ పరిధిలో రాజు కాలనీ మజీద్ వద్ద ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న "రంజాన్ తోఫా"లను బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీ మసీదు వద్ద ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం మహిళలకు స్వయంగా తోఫాలను అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలకు తోడ్పడటమే లక్ష్యంగా ఈ "రంజాన్ తోఫా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేద మరియు మధ్యతరగతి ముస్లిం కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ మతీన్, అక్రమ్, కూకట్‌పల్లి కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మదన్ మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జావేద్ అలీ, సీనియర్ నేత పులి శివ కుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళా కాంగ్రెస్ నాయకురాలు సహా పలువురు మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రంజాన్ మాసంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బాలానగర్ డివిజన్ పరిధిలో తాగునీటి వాల్వ్ మరమ్మతు పనులు వేగవంతం






**బాలానగర్ : మార్చి 17 ( పీపుల్స్ న్యూస్) :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలానగర్ డివిజన్‌లో తాగునీటి సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు వేగవంతం చేస్తున్నారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారిపై ఉన్న హనుమాన్ కమాన్ వద్ద తాగునీటి వాల్వ్ దెబ్బతినడంతో స్థానికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని వాటర్ వర్క్స్ శాఖ సిబ్బంది తక్షణమే రంగంలోకి దిగి మరమ్మతు పనులను చేపట్టారు.ప్రస్తుతం అక్కడ మరమ్మతు పనులు వేగంగా కొనసాగుతు న్నాయి. వాల్వ్ మరమ్మత్తు పూర్తయ్యాక తాగునీటి సరఫరా సక్రమంగా పునరుద్ధరించబడు తుందని అధికారులు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయడానికి సిబ్బంది కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని మరమ్మతులను దృష్టిలో ఉంచుకుని స్థానిక ప్రజలు సహకరించాలని, మరమ్మత్తు పనులు పూర్తయ్యే వరకు కొంతకాలం నీటి సరఫరాలో అంతరాయం ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. త్వరలోనే సమస్య పూర్తిగా పరిష్కారమై, నీటి సరఫరా సాధారణ స్థితికి వస్తుందని వారు హామీ ఇచ్చారు.

# రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై

### -- ఇంద్రానగర్‌లో పాదయాత్ర... ప్రజా సమస్యలపై బండి రమేష్ ప్రత్యేక దృష్టి!



**బాలానగర్ : మార్చి 17 ( పీపుల్స్ న్యూస్) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలానగర్ డివిజన్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంద్రానగర్ బస్తీలలో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కూకట్ పల్లి పర్యటన సందర్భంగా స్థానికులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, సీఎం ఆదేశాల మేరకు బండి రమేష్ ఈ పాదయాత్ర చేపట్టడం విశేషం. ప్రధానంగా బస్తీలో నెలకొన్న సమస్యలు పాదయాత్రలో భాగంగా స్థానికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆయన ముందుంచారు. ముఖ్యంగా డ్రైనేజీ లైన్ల సమస్య త్రాగునీటి కొరత రహదారుల దుస్థితి, కొత్త విద్యుత్ మీటర్ల లభ్యత లేకపోవడం, డ్రైనేజీ పైపులైన్‌కు ఇప్పటికే అను మతులు ఉన్నప్పటికీ పనులు మధ్యలో ఆగిపోయాయని స్థానికులు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంబంధించిన అధికారులు, చర్యలు తీసుకోవాలని ఈ విషయంపై స్పందించిన బండి రమేష్, అనుమతులు ఉన్న పనులను ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

**భూ కబ్జాలపై కఠిన హెచ్చరిక:**

బాలానగర్ మండల పరిధిలోని ఇంద్రానగర్‌తో పాటు ఐడీపీఎల్‌కు చెందిన భూములను కొంత మంది అక్రమంగా కబ్జా చేసి అమ్ము కున్నారని స్థానికులు ఆరోపించారు. దీనిపై స్పందిస్తూ ఇప్పటికే ప్రభుత్వం విచారణ ప్రారంభించిందని నివేదిక వచ్చిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరు ఎంతటి వారైనా పార్టీలకు అతీతంగా చర్యలు ఉంటాయని, కబ్జా చేసిన భూములను తిరిగి ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటామని బండి రమేష్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మధు గౌడ్, సీనియర్ నాయకులు పులి శివ కుమార్ గౌడ్, సోను, మధు, నరేందర్, తిరుపతయ్య, సత్యం, శంకర్ గౌడ్, ఏ. రాజు, బి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానం... ప్రాణం తీసింది! సనత్నగర్‌లో భార్య హత్య కలకలం రేపింది



**బాలానగర్ : మార్చి 17 ( పీపుల్స్ న్యూస్) :** హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సనత్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హృదయ విదారక ఘటన మంగళవారం చోటుచేసుకుంది. సనత్ నగర్ సీఐ తెలిపిన శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఫతేనగర్‌లోని వాసవి బృందావన్ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న వాచ్‌మన్ నరేశ్ (40) తన భార్య రేణుక (38)ను అత్యంత దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, భార్య ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతోందన్న అనుమానం నరేశ్‌కు పెరిగింది. ఈ అనుమానం దంపతుల మధ్య తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. ఉదయం జరిగిన ఈ గొడవ క్షణాల్లోనే విషాదంగా మారింది. ఆగ్రహానికి లోనైన నరేశ్ కత్తితో రేణుక గొంతు కోసి హతమార్చాడు. హత్య అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న సనత్నగర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఉండగా, తల్లి హత్యతో వారు అనాథలయ్యారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఒక్క అనుమానం అనే కారణంతో చిన్న జీవితాన్ని ఒక కుటుంబాన్ని చిదిమేసింది!


బుధవారం, మార్చి 18, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# బోర్డు లేకనే మోసపోయిన పేదలు

**- ప్రభుత్వ స్థలాన్ని విక్రయించి సొమ్ము చేసుకున్న కబ్జా రాయుళ్లు..!**

**- బొల్లారంలో బోర్డు మాయం**



**జిన్నారం : మార్చి 17 (పీపుల్స్ న్యూస్)** ప్రభుత్వ ఉద్యోగులు వేతనాలు తీసుకుంటూ అక్రమ సంపాదనకు అలవాటు పడటం వలన చెమటోడ్చి కడుపు కట్టుకొని కూలి నాలి చేసుకుని కూడా పెట్టుకున్న కష్టార్జితం కబ్జారాయుళ్ల చేతుల్లో మోసపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నగరంలో ఏదో ఒక మూలన 60 గజాల స్థలమైన ఉండాలనుకొని ఆశపడే పేదోళ్లకు కబ్జా రాయుళ్ల మాయమాటల్లో పడి వారికి తెలియకుండానే ప్రభుత్వ స్థలాలను కొనుగోలు చేస్తున్నారు. ఇలాంటి ఘటన తాజాగా సంగారెడ్డి పరిధిలోని బొల్లారం ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉన్న అంబేద్కర్ నగర్ వద్ద సర్వే







నంబర్లు 242, 243లో ఉన్న సుమారు ఒక ఎకరా ప్రభుత్వ స్థలం ప్రస్తుతం వెలుగులోకి వచ్చింది.ఔటర్ రింగ్ రోడ్‌కు అతి సమీపంలో ఉండటం వల్ల ఈ భూమికి భారీ డిమాండ్ ఉండగా ఇదే అవకాశంగా తీసుకున్న కబ్జాదారులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అందులో ఉన్న ప్రభుత్వ బోర్డులను మాయం చేసి పేదలకు విక్రయించారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఆ ప్రాంతంలో కొందరు గదులను నిర్మించగా రెవెన్యూ అధికారులు వాటిని కూల్చివేశారు. ఫలితంగా మోసపోయింది మాత్రం పేద ప్రజలేనని స్పష్టంగా కనిపిస్తుంది.

**కాపాడాల్సిన వారే... కాసులకు కక్కుర్తి.**

ప్రభుత్వం స్థలాలను కాపాడవలసిన అధికారులే కాసులకు కక్కుర్తి పడి అక్రమార్కులతో చేతులు కలపడం వలన కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. ఇదిలా ఉండగా కబ్జారాయుళ్లు ప్రభుత్వ స్థలాలను ఆక్రమణ చేసి కోట్లల్లో డబ్బులు దండి అధికారులకు కొంత, కబ్జారాయుళ్ళకు కొంత పంపకాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం బయటకు రావడంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన అధికారులు ఇప్పటికీ స్పందించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వెంటనే సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ అధికారులు రంగంలోకి దిగి స్థలాన్ని స్వాధీనం చేసుకుని, బాధ్యులపై



కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అసలు ప్రభుత్వ స్థలంలో ఏర్పాటుచేసిన బోర్డును ఎవరు తొలగించారు..? ఎందుకు తొలగించారు..!? వారిపై చర్యలు ఉండవా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.







## బంధం కుంటపై కబ్జాల ముసురు... అధికారులు మౌనం ఎందుకు?

**కుత్బుల్లాపూర్ : మార్చి 17 (పీపుల్స్ న్యూస్)** గాజులరామారం ప్రాంతంలో ఒకప్పుడు కళకళలాడిన బంధం కుంట నేడు కబ్జాల కాటుకు గురవుతూ తన అసలైన రూపాన్ని కోల్పోతుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక ప్రజల తాగునీటి అవసరాలు, భూగర్భ జలాల నిల్వకు కీలకంగా నిలిచిన ఈ కుంట, ఇప్పుడు ఆక్రమణలతో ఆవిరైపోతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

పలుదశాబ్దాలుగా పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపశమనం ఇచ్చిన బంధం కుంట, ఇటీవలి కాలంలో క్రమంగా మాయం అవుతున్నట్టు కనిపిస్తోంది. కొంతమంది కబ్జారాయుళ్లు కుంట పరిధిని క్రమంగా ఆక్రమిస్తూ మట్టి నింపి నిర్మాణాలకు శ్రీకారం చుట్టారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చుట్టుపక్కల నుండి కుంటలోకి వరద నీరు వచ్చే ప్రవాహ మార్గాలను మూసివేసి, సహజ జలవనరును కుదించే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

**ఒకప్పుడు బంధం కుంట ప్రజలను ఆదుకుంది.**

“మా చిన్నప్పటి నుంచి ఈ కుంటలోనే నీళ్లు ఉపయోగించుకునేవాళ్లం. ఇప్పుడు కుంట కనిపించడమే కష్టం అయిపోయింది” అని ఒక వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేశాడు. మరొక స్థానికుడు మాట్లాడుతూ, “ప్రభుత్వం చెరువులను కాపాడుతామని చెబుతుంటే, ఇక్కడ మాత్రం కబ్జాలు నిర్బంధం లేకుండాకొ నసాగుతున్నాయి” అని విమర్శించాడు.ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే, ఈ కుంట రెవెన్యూ కార్యాలయానికి సమీపంలోనే ఉన్నప్పటికీ, అధికారుల స్పందన మాత్రం కనిపించకపోవడం. ఫిర్యాదులు చేసినా సరైన చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. హైడ్రా వంటి సంస్థలు చెరువుల పరిరక్షణలో చురుకుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో, బంధం కుంట విషయంలో మాత్రం నిర్లక్ష్యం ఎందుకు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తూ, “ఇలా చెరువులను కబ్జా చేస్తే భవిష్యత్తులో నీటి కొరత మరింత పెరుగుతుంది. వెంటనే ఆక్రమణలను తొలగించి, కుంటను పునరుద్ధరించాలి” అని సూచిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి, బంధం కుంటను కబ్జా రాయుళ్ల నుండి రక్షించి, పూర్వ వైభవం తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే, మరో కీలక జల వనరు చరిత్రలో కలిసిపోవడం ఖాయం అన్న భయం స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతోంది.





## నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిది

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి .**





**పటాన్ చెరు, మార్చి 17 (పీపుల్స్ న్యూస్) :** ఆపత్కాల సమయంలో నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని నర్రగూడ, బీరంగూడ డివిజన్ పరిధిలోని భ్రమరాంబికనగర్ కాలనీలకు చెందిన ఆలకుంట సాయి కుమార్, బూస ప్రసన్నలు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన రెండు లక్షల 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మల్లేష్ యాదవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డపోతారం మున్సిపాలిటీలో రాజకీయ ఉద్రిక్తత

**మాజీ సర్పంచ్‌పై కౌన్సిలర్ల ఆగ్రహం.**

**సవాలను స్వీకరించాలి : కౌన్సిలర్లు**



**జిన్నారం : మార్చి 17 (పీపుల్స్ న్యూస్):** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి ఓటర్లను అసభ్య పదజాలంతో దూషించారని ఆరోపిస్తూ 14, 15 వార్డుల కౌన్సిలర్లు నిరుడి ప్రభావతి శ్రీనివాస్, ఇంద్రసేనాలు తీవ్రంగా మండిపడ్డారు.వారు మాట్లాడుతూ, ప్రజల తీర్పును గౌరవించడం ప్రతి నాయకుడి బాధ్యత అని పేర్కొన్నారు. రాజకీయాల్లో గెలుపు–ఓటములు సహజమని, అయితే ఓటమిని అంగీకరించకుండా ఓటర్లను అవమానించడం హుందాతనం కాదని విమర్శించారు. ప్రకాష్ చారి రాజకీయ ఎదుగుదల ఈ ప్రాంత ప్రజల మద్దతుతోనే సాధ్యమైందని, కానీ ప్రస్తుతం ఆయన ప్రవర్తన ప్రజలను అవమానించేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే, తన రాజకీయ ప్రయోజనాల కోసం అనేక మందినిఎదగనీయకుండా అడ్డుకున్నారని, అక్రమ మార్గాల్లో సంపాదించి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. “గడ్డపోతారం అంటేనే ప్రకాష్ చారి” అన్న భావనతో దురహంకారంగా ప్రవర్తించడం సరైంది కాదని వారు పేర్కొన్నారు.ఇటీవల జరిగిన మీడియా సమావేశంలో కిష్టాయపల్లి హనుమాన్ దేవాలయంలో ప్రమాణం చేద్దామని విసిరిన సవాల్‌ను ప్రకాష్ చారి ఇప్పటికీ స్వీకరించలేదని, ఆయనకు మరో రెండు రోజుల గడువు ఇస్తున్నామని చెప్పారు. ధైర్యం ఉంటే సవాల్‌ను స్వీకరించాలని, లేనిపక్షంలో ప్రజల ముందుకు ఆయన అక్రమాలను తీసుకువస్తామని హెచ్చరించారు.ఈ ఘటనతో గడ్డపోతారం మున్సిపాలిటీలో రాజకీయ వివాదం మరింత ముదురే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## బలిమెల సంఘటన పోలీస్ యంత్రాంగానికి తీరని వేదనను మిగిల్చింది

**డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి**

**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, మార్చి 17 (పీపుల్స్ న్యూస్)** బలిమెల రిజర్వాయర్ లో మావోయిస్టులు దాడి చేసి 38 మందిని హత్య చేసిన ఆనాటి దారుణ మారణకాండ పోలీస్ యంత్రాంగానికి తీరని వేదనను మిగిల్చిందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి అన్నారు. బలిమెల సంఘటనలో అమరులైన పోలీసు కుటుంబ సభ్యులకు ఇళ్లస్థలాల పట్టాలను మంగళవారం డిజిపి కార్యాలయంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ....2008 జూన్ 29న మావోయిస్టులు జరిపిన ఆకస్మిక దాడిలో 32 మంది గ్రేహౌండ్స్ విభాగపు వీర జవాన్లు సహా మొత్తం 38 మంది మరణించిన సంఘటన రాష్ట్ర పోలీసు శాఖను విషాదంలో ముంచిందన్నారు. ఆ సమయంలో తాను ఎస్ఐబీ డిఐజిగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలల కాలంలోనే ఇటువంటి భారీ విషాదం ఎదురవ్వడం ఇప్పటికీ ఒక చేదు జ్ఞాపకంగా వెంటాడుతోందని ఆయన విచారం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఆ వీరుల కుటుంబాలను అక్కున చేర్చుకోవాలనే ఆకాంక్షతో హైదరాబాద్ శివారులో భూమి కేటాయింపు కోసం చేసిన ప్రయత్నాలు సుదీర్ఘ కాలం పాటు కొనసాగాయన్నారు.దాదాపు 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు నేడు తెరపడటం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అమరవీరుల వారసులకు అండగా నిలవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే ఈ సమస్య పరిష్కారమైందని, బాధితులకు తగిన న్యాయం చేకూరిందని వెల్లడించారు. ఇన్నేళ్ల తర్వాత అమరుల కుటుంబాల చిరకాల వాంఛను నెరవేర్చినందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ తరపున, అమరుల కుటుంబ సభ్యుల పక్షాన ముఖ్యమంత్రికి డిజిపి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ముందుగా గ్రేహౌండ్స్ అడిషనల్ డిజిపి అనిల్ కుమార్ మాట్లాడుతూ.... వివిధ కారణాల వల్ల గ్రేహౌండ్స్ అమరవీరుల కుటుంబ సభ్యులకు ఇళ్ల స్థలాల పంపిణీ ఆలస్యమైందన్నారు. సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైనప్పటికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ,రెవిన్యూ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి విజయ్ కుమార్, ఎస్ఐబి, ఐజిపి బి. సుమతి, గ్రేహౌండ్స్ కమాండర్ రాఘవేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో అశోక్ కుమార్ లతోపాటు అమరవీరుల కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నా

**గుంటూరు/విశాఖపట్నం, మార్చి 17:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని గుంటూరు నగర మేయర్‌కోవెలమూడి రవీంద్ర తెలిపారు. నగరంలోని 57 డివిజన్లను కులాలు, మతాలకు అతీతంగా అభివృద్ధి చేశామన్నారు. నేటి(మంగళవారం)తో నగర పాలక సంస్థ పాలక వర్గం పదవీ కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం గుంటూరులో మేయర్ కోవెలమూడి రవీంద్ర విలేకర్లతో మాట్లాడుతూ.. కార్పొరేషన్ 10 నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. పాలనా పరంగా తనకు ప్రతి ఒక్కరూ సహకరించారన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో రూ.200 కోట్ల పనులకు నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు. అలాగే పశ్చిమ నియోజకవర్గ పరిధిలో రూ.279 కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. రహదారులు, మురికి కాలువలపై దృష్టి సారించి వాటిని పూర్తి చేశామని రవీంద్ర తెలిపారు. మూడో ఫేజ్ ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన వారికి తాను మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే నష్ట పరిహారాన్ని చెల్లించామన్నారు. మార్చి 31 నాటికి శంకర్ విలాస్ బ్రిడ్జి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కొల్లి శారదా మార్కెట్ టెండర్లలో చరిత్ర సృష్టించామని ఆయన గుర్తు చేశారు.చిత్తశుద్ధితో పని చేస్తాః లాశ్రీనివాసరావు(బుధవారం) నుంచి నిత్యం ప్రజల్లో ఉంటానని విశాఖపట్నం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. సీఎం చంద్రబాబు ఎటువంటి బాధ్యత అప్పగించినా చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు. నగర మేయర్‌గా 11 నెలల పాటు తనకు సేవచేసే అవకాశం కల్పితాను నాలుగేళ్ల పాటు పని చేశానన్నారు.టీడీపీ ంచినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు చెప్పారు. నగర పాలక సంస్థ మేయర్‌గా పదవీ కాలం నేటి(మంగళవారం)తో ముగియనుంది. ఈ నేపథ్యంలో పీలా శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడుతూ.. టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా, జీవీఎంసీ ప్రతిపక్ష నేతగా తాను నాలుగేళ్ల పాటు పని చేశానన్నారు.టీడీపీ తరపున తొలి జీవీఎంసీ మేయర్ తనేనని ఈ



సందర్భంగా గుర్తు చేసుకున్నారు శ్రీనివాసరావు. మేయర్‌గా పనిచేసే అవకాశం తనకు ఇచ్చినందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన హయాంలో రూ.760 కోట్ల అభివృద్ధి పనులు చేశానని వివరించారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసంధానం చేసే విధంగా రహదారులను అభివృద్ధి చేశానని చెప్పారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని.. ఈ ముగ్గురికి ప్రథమ పౌరుడిగా తనకు స్వాగతం పలికే గొప్ప అవకాశం కలిగిందని గుర్తు చేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో స్వయంగా ముచ్చటించిన క్షణాలు తనకు మంచి జ్ఞాపకంగా నిలిచాయని పీలా శ్రీనివాసరావు సంతోషం వ్యక్తం చేశారు.

## 18 నుంచి దివ్యాంగులకు ఉచిత బస్సు



**అమరావతి, మార్చి 17**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయం ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. 'దివ్యాంగ శక్తి' పథకం పేరుతో బుధవారం నుంచి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గుంటూరు బస్టాండ్ ఆవరణలో ప్రారంభిస్తారు. దివ్యాంగుల్ని ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తారు. ఇప్పటి వరకు దివ్యాంగులకు 50 శాతం ఛార్జీతో ఈ ఐదు రకాల బస్సుల్లో ప్రయాణానికి అనుమతించార. కానీ ఇకపై దివ్యాంగులకు జీరో ఫేర్ టికెట్ జారీచేస్తారు. దివ్యాంగులకు ఇప్పుడున్నట్లుగానే 50 శాతం రాయితీతో నాన్ స్టాప్, ఇంటర్ స్టేట్, అల్ట్రా డీలక్స్, సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించే సదుపాయం కొనసాగుతుంది.దివ్యాంగ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణానికి సంబంధించి.. దివ్యాంగులకు ఆర్టీసీ బస్‌పాస్ కౌంటర్లలో నేటి నుంచి పాస్‌లు జారీ చేస్తున్నారు. కొత్తగా పాస్ తీసుకోవాలంటే.. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డులతో బస్‌పాస్ కౌంటర్‌కు వెళితే బస్ పాస్ ఇస్తారు. ఒకవేళ గతంలో 50 శాతం రాయితీ వర్తించే పాస్ ఉన్నవాళ్లు ఆ పాస్‌తోనే ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తారు. ఆ పాస్ గడువు ఉన్నంత వరకు కొనసాగుతుంది. ఆర్టీసీ డిజిటల్ పాస్ పొందే సౌకర్యం కూడా కల్పించింది. దీని కోసం మొబైల్ యాప్ ద్వారా కూడా డిజిటల్ పాస్ తీసుకోవచ్చు. ఏపీఎస్ఆర్టీసీ మొబైల్ యాప్ ద్వారా సదరం ఐడీ నంబరును నమోదు చేస్తారు. అయితే పాస్ కోసం నామమాత్రపు ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లిస్తే చాలు క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ పాస్ జారీ చేస్తారు.

# మిషన్ మోడ్‌లో మున్సిపాలిటీల అభివృద్ధి: మంత్రి నారాయణ

**విశాఖపట్నం, మార్చి 17:** గాజువాకలో మంత్రి నారాయణ(మంగళవారం) ఉదయం పర్యటించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గాజువాక జోన్‌లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను పరిశీలించారు. అలాగే 76వ వార్డులోని హెచ్‌బీ కాలనీలో అల్లూరి సీతా రామరాజు పార్క్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. నగరంలో డంపింగ్ యార్డు అవసరం లేకుండా ఎప్పటికప్పుడు చెత్తను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు తరలిస్తున్నామని తెలిపారు. గాజువాకలో 4.75 ఎకరాల విస్తీర్ణంలో అన్ని రకాల వసతులతో పార్క్‌ను ప్రారంభించామని చెప్పారు.గత ప్రభుత్వం మున్సిపల్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మంత్రి విమర్శించారు. మున్సిపాలిటీల్లో ప్రజలు కట్టిన



పన్నులను ఇతర అవసరాలకు మళ్లించేసిందన్నారు. గత ప్రభుత్వం పక్కదారి పట్టించిన 1700 కోట్ల రూపాయల నిధులు ఇంకా మున్సిపాలిటీలకు రాలేదని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీల నిధులు అక్కడే ఖర్చు చేసేలా గ్రీన్ ఛానల్ తీసుకొచ్చామని వివరించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు రూ.14 వేల కోట్లతో టెండర్లు పిలిచామని చెప్పారు. రాబోయే రెండేళ్లలో మున్సిపాలిటీల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.రూ.5000 కోట్లతో పలు నగరాల్లో పక్కా డ్రెయిన్లు నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే మరో రూ.4000 కోట్లతో తాగునీరు, డ్రెయిన్లు, రోడ్లు, లైట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మిషన్ మోడ్‌లో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసేలా ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌పై రైట్స్ సంస్థతో కేంద్రం సర్వే చేయిస్తోందని... నివేదిక వచ్చిన తర్వాత కేంద్రంతో మాట్లాడి ప్రాజెక్ట్ చేపడతామని మంత్రి నారాయణ వెల్లడించారు.

## పాఠశాలలో మంత్రి లోకేశ్ ఆకస్మిక తనిఖీ.. పరుగులు పెట్టిన అధికారులు

**విజయవాడ, మార్చి 18:** మైలవరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాసిరకం భోజనం అంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్వయంగా రంగంలోకి దిగారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో తారక రామానగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వడ్డిస్తున్న భోజనంపై విద్యార్థులను మంత్రి లోకేశ్ ఆరా తీశారు. 'భోజనం రోజూ బాగోవడం లేదా? ఆ ఒక్క రోజే బాగోలేదా?' అంటూ విద్యార్థులను ఈ సందర్భంగా ప్రశ్నించారు.పాఠశాలలో భోజనం బాగుంటుందంటూ మంత్రికి బదులిచ్చారు విద్యార్థులు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఆ తర్వాత సమీపంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రాన్ని సైతం ఆయన సందర్శించారు. అందులోని చిన్న పిల్లలతో లోకేశ్ ముచ్చటించారు. ఆ తర్వాత పాఠశాల స్థితిగతులపై



మైలవరం ఎంఈవో, హెడ్‌మాస్టర్‌తో లోకేశ్ మాట్లాడారు. ఆ క్రమంలో తనతో పాటు తెచ్చిన నివేదికపై ఎంఈఓతో లోకేశ్ చర్చించినట్లు తెలుస్తోంది.ఉన్నతాధికారులు, పార్టీ శ్రేణులుకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే మంత్రి లోకేశ్ ఈ పాఠశాలను సందర్శించారు. లోకేశ్ పర్యటనపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కూ ఎలాంటి సమాచారం అందలేదని తెలుస్తోంది. మంత్రి లోకేశ్ రాకను తెలుసుకున్న విద్యా శాఖ అధికారులు మైలవరానికి పరుగులు తీశారు.

## వైసీపీ ఇన్‌చార్జ్ వీరంగం.. భయాందోళనలో ప్రజలు

**బాపట్ల, మార్చి 17:** గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో.. వైసీపీ అధికారానికే కాదు.. ప్రతిపక్షా హోదాకి సైతం దూరమైంది. అయినా ఆ పార్టీ నేతల్లో ఇంకా దుందుడుకు స్వభావం తగ్గలేదనే ప్రచారం సర్వత్రా వినిపిస్తోంది. తాజాగా బాపట్ల జిల్లాలో ఆ పార్టీ శ్రేణులు మరోసారి రెచ్చిపోయారు. రేపల్లెలో స్థానిక వైసీపీ ఇన్‌చార్జ్ పీతా నాగ మోహన్ కృష్ణ హల్‌చల్ చేశారు. పట్టణంలో తమ పార్టీకి చెందిన ఫ్లెక్సీల తొలగింపుతో మున్సిపల్ సిబ్బందిపై ఆయన నిప్పులు చెరిగారు.తన అనుచరులతో కలిసి రేపల్లెలో రప్పా రప్పా అంటూ ఆయన భారీ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అదే సమయంలో పట్టణ



రహదారుల్లో కనిపించిన టీడీపీ ఫ్లెక్సీలను వైసీపీ కేడర్ చించేసింది. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులను పట్టణ సీఐ అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆయనపై సైతం వైసీపీ శ్రేణులు దురుసుగా ప్రవర్తించారు. నీ అంతు చూస్తానంటూ సీఐకి వైసీపీ ఇన్‌చార్జ్ వార్నింగ్ ఇచ్చారు. దీంతో రేపల్లె పట్టణ ప్రజల్లో ఒక విధమైన భయాందోళనలు నెలకొన్నాయి.

## దివ్యాంగ శక్తి పథకం ప్రారంభానికి సర్వం సిద్ధం

**అమరావతి, మార్చి 17:** ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ తీసుకు వచ్చిన స్త్రీ శక్తి పథకం విజయవంతమైంది. తాజాగా రాష్ట్రంలోని దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఈ పథకాన్ని రేపు అంటే బుధవారం.. ఉగాది పండగ కానుకగా సీఎం చంద్రబాబు నాయుడు మంగళగిరిలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేశ్, ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొనున్నారు.ఈ పథకం ప్రారంభించిన తర్వాత.. దివ్యాంగులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్, మాధవ్‌తదితరులుఆబస్సులో‌ప్రయాణించనున్నారు. అనంతరం దివ్యాంగులకు సీఎం చంద్రబాబు ఆత్మీయ విందు ఇవ్వనున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బుధవారం దివ్యాంగ శక్తి పథకాన్ని ఎమ్మెల్యేలుప్రారంభించనున్నారు. అనంతరం ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులతో కలిసి వారు ప్రయాణించనున్నారు. ఆ తర్వాత దివ్యాంగులతో కలిసి ప్రజా ప్రతినిధులు భోజనరేయనున్నారు.ఉగాదికానుకగా..రాష్ట్రంలోని 11.16 లక్షల మంది దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఉగాది కానుకగా ఈ పథకాన్ని ప్రారంభించనుంది. ఈ దివ్యాంగ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులతోపాటు వారి వెంట వచ్చే సహాయకులకు లబ్ధి చేకూరనుంది. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీని ఈ



పథకం ద్వారా కల్పించనుంది.స్త్రీ శక్తి బస్సుల్లో దివ్యాంగులు..40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు ఈ పథకం వర్తించనుంది. 4 నుంచి 21 వర్గాల దివ్యాంగులకు ఈ 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రభుత్వం విస్తరించింది. ఈ పథకం అమలు కోసం ఏడాదికి రూ.207 కోట్లను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించనుంది. స్త్రీ శక్తి బస్సుల్లో దివ్యాంగులకు ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును కూటమి ప్రభుత్వం కల్పించింది.స్త్రీ శక్తి పథకం ద్వారా..ఇప్పటికే స్త్రీ శక్తి పథకం ద్వారా 52 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు రూ.1,826 కోట్లకుపైగా ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది. డిసెంబర్ 3వ తేదీ దివ్యాంగుల దినోత్సవం. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్య పథకాన్ని చేపట్టనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఉగాది పండగకు ఒక రోజు ముందు ఈ దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించనుంది.

## మత్స్యకారులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**నెల్లూరు:** జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధిపై కలెక్టరేట్‌లో మత్స్యకార నేతలతో సమావేశం నిర్వహించారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాలను మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, కళ్యాణ్ చక్రవర్తి తదితరులు హాజరయ్యారు.రూ.2500 కోట్ల పెట్టుబడులు రానున్నాయి.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. జువ్వలదిన్నెలో ఏర్పడుతున్న సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్ మత్స్యకారులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు రూ.2500 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, స్థానికంగా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. మత్స్యకారులు కేవలం వృత్తిపరంగా మాత్రమే కాకుండా పారిశ్రామికవేత్తలుగానూ ఎదగాలని సూచించారు. ఇందుకోసం 125 ఎకరాల భూమిని అందుబాటులో ఉంచి పార్కులు ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వెల్లడించారు.వైసీపీ నేతల అపోహలు సృష్టిస్తున్నారు.జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై మత్స్యకారులలో ఉన్న అనుమానాలను సమావేశంలో నివృత్తి చేసినట్లు మంత్రి తెలిపారు. మంచి ప్రాసెసింగ్ చేసిన చేపల ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, దీని ద్వారా మత్స్యకారులకు అధిక లాభాలు చేకూరుతాయని చెప్పారు. సాగర్ డిఫెన్స్ కంపెనీ కొంత భూమినే కోరిందని,



మిగిలిన ప్రాంతం మత్స్యకారుల ప్రయోజనాలకే వినియోగిస్తామని స్పష్టం చేశారు. అదే సమయంలో వైసీపీ నేతలు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని మంత్రి విమర్శించారు. పరిశ్రమలు రావడం వల్ల యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, గత పాలనలో పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో పరిశ్రమలు తిరిగి వస్తున్నాయన్నారు.మత్స్యకారులకు చంద్రబాబు కానుక..ఎమ్మెల్యే వెంకటకృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. ఫిషింగ్ హార్బర్‌లు.. మత్స్యకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన గొప్ప కానుక అని అన్నారు. హార్బర్‌లకు అనుసంధానంగా పరిశ్రవ ంలు రావాలని ప్రస్తుత ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్‌ను తీసుకువచ్చి నందుకు చంద్రబాబు, నారా లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ఉద్దేశం లేదు.ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ.. కృష్ణపట్నం పోర్టుకు ప్రత్యామ్నాయంగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఏర్పడిందని, దీనికి అనుబంధంగా అనేక పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. త్వరలోనే ఈ హార్బర్ పూర్తిస్థాయిలో మత్స్యకారులకు అందుబాటులోకి రానుందని తెలిపారు. వైసీపీ ఆరోపిస్తున్నట్లు హార్బర్‌ను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. మత్స్యకారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, వారికి న్యాయం జరిగేలా చూస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

## నిందితులను కాపాడేందుకేనా ఈ డ్రామా

**అమరావతి, మార్చి 17:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్(తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి వివేక హత్య కేసులో నిందితులను కాపాడేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సొంత బాబాయ్ హత్య కేసులో నిందితులతో ప్రెస్‌మీట్లు పెట్టించడం జగన్ దిగజారుడుతనానికి పరాకాష్ఠ అని విమర్శించారు. 'అబద్ధాల పునాదుల మీద పుట్టిన పార్టీ వైసీపీ.. బాబాయ్‌ను చంపింది ఎవరో తెలిసినా సాక్ష్యాలు చెరిపేయడమే మీ పనా?' అని ప్రశ్నించారు.గుండెపోటు థియరీ నుంచి గొడ్డలి వేటు వరకు గంటకో మాట మార్చిన 'జగన్నాటకం' గూగుల్ టేకవుట్‌లో బట్టబయలైందని మంత్రి వ్యాఖ్యానించారు. సీబీఐ విచారణ వద్దని, నిందితుడు అవినాశ్ రెడ్డిని కాపాడటానికి బాంబులతో బెదిరిస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం కోసం పోరాడుతున్న వివేకా కన్నకూతురు



సునీతమ్మపై అక్రమ సంబంధాల ముద్ర వేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ కావాలన్నారు.. అధికారంలోకి వచ్చాక సీబీఐని తరిమికొట్టారు, ఇదేనా మీ నీతి' అంటూ మంత్రి విరుచుకు పడ్డారు. హత్య జరిగిన చోట రక్తపు మరకలను చెరిపేసి ఇంకో రకంగా చిత్రీకరించిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డిది అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. 'హత్య కేసును ఆస్తి, అక్రమ సంబంధాల వైపు తిప్పడం.. అసలు నిందితులను కాపాడేందుకేనా డ్రామా?' అని ప్రశ్నించారు.

# పాక్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలి కాబుల్ దాడిని ఖండించిన భారత్



**హైదరాబాద్, మార్చి 17:** మరుక్షణ అఫ్గానిస్థాన్‌లోని ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. సైనిక స్థావరంగా ఏమాత్రం సమర్థించుకోలేని ఆస్పత్రిపై దాడి చేసి, పెద్ద సంఖ్యలో పౌరుల ప్రాణాలను బలిగొనడం అత్యంత పిరికిపంద, అమానవీయ చర్య అని మండిపడింది. ఈ మారణహోమాన్ని సైనిక ఆపరేషన్‌గా చెప్పుకునేందుకు పాకిస్థాన్ యత్నిస్తోందని భారత విదేశాంగ శాఖ విమర్శించింది. ఈ హేయమైన చర్య ప్రాంతీయ శాంతిభద్రతలకు ప్రత్యక్ష ముప్పుని కప్పిపుచ్చుకునేందుకు సరిహద్దు వెలుపల హింసకు పాల్పడటం పాక్ బరితెగింపు ధోరణికి అద్దంపట్టిందని ధ్వజమెత్తింది. ఆస్పత్రిని ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకోవడాన్ని ఏ మతం, ఏ చట్టం, ఏ నైతికత సమర్థించలేదని స్పష్టం చేసింది. పాక్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలని, అఫ్గాన్ పౌరులపైఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దాడులను తక్షణమే అడ్డుకోవాలని భారత్ పిలుపునిచ్చింది. ఈ విషాద సమయంలో అఫ్గాన్లకు అండగా ఉంటామని భరోసా ఇచ్చింది. రంజాన్ వేళ ఇలాంటి దాడులకు పాల్పడటం దారుణమని విచారం వ్యక్తంచేస్తూ భారత విదేశాంగ శాఖ ప్రకటనను విడుదలచేసింది."ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు శాంతి, ఆత్మపరిశీలన, కరుణతో గడిపే పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడి జరగడం దారుణం. ఒక ఆసుపత్రిని అందులోని రోగులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఏ మతమూ, ఏ చట్టమూ, ఏ నైతికతా సమర్థించలేవు. ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని జవాబుదారీగా చేయాలి. ఆఫ్గానిస్థాన్‌లో పౌరులపై పాకిస్థాన్ చేస్తున్న విచక్షణారహిత దాడులను వెంటనే ఆపేలా అంతర్జాతీయ సమాజం కృషి చేయాలి. మృతుల కుటుంబాలకు భారత్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తుంది. ఈ విషాద సమయంలో ఆఫ్గానిస్థాన్ ప్రజలకు భారత్ సంఘీభావంగా నిలుస్తుంది. ఆఫ్గానిస్థాన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు మా పూర్తి మద్దతునుఇస్తున్నాం."--భారత విదేశాంగ శాఖ ప్రకటనఐక్యరాజ్య సమితి వేదికపై పాక్‌కు భారత్‌కౌంటర్‌పవిత్ర రంజాన్ మాసంలో అఫ్గానిస్థాన్‌లోని ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడులను ఐక్యరాజ్య సమితి వేదికపై భారత్ తీవ్రంగా ఖండించింది. అలాగే అఫ్గాన్ జాతీయులను తరలించడంపైనా భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని పాక్? తీరును ఎండగట్టారు. ఐక్యరాజ్యసమితి నిర్వహించిన ఇస్లామోఫోబియాను ఎదుర్కొనే అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమంలో ఆయన వారి ప్రాంతంలో ఇస్లామోఫోబియాపై కల్పిత కథలను అల్లడంలో ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది. ఈ దేశంలో అహ్మదీయులపై జరుగుతున్న క్రూరమైన అణచివేతను, నిస్సహాయులైన అఫ్గాన్‌లను పెద్ద మాసంలో వైమానిక దాడుల చేయడాన్ని ఏమని పిలుస్తారో అనిఆశ్చర్య ంకలుగుతోంది?. ప్రభుత్వ, ప్రభుత్వేతర శక్తులు మత గుర్తింపును ఒక ఆయుధంగా మార్చడం, ఇంకా దానిని తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, దాని వల్ల కలిగే ప్రమాదాలను ఐక్యరాజ్యసమితి గమనించడం చాలా ముఖ్యం" అని ఐక్యరాజ్యసమితిలో శాశ్వత ప్రతినిధిహరీశ్‌పర్వతనేని అన్నారు. అంతకుముందు అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో సుమారు 400 మంది మృతిచెందగా 250 మందికి పైగా గాయాలైనట్లు అఫ్గాన్ ప్రభుత్వం వెల్లడించింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ఈ దాడిలో ఆసుపత్రి భవనం పెద్ద భాగం పూర్తిగా ధ్వంసమైందని అక్కడి అధికారవర్గాలు తెలిపాయి. భవన శిథిలాల్లో పలువురు చిక్కుకుని ఉన్నారని అధికారులు వెల్లడించారు. సుమారు 2వేల పడకలు గల ఈ ఆసుపత్రిలో మాదకద్రవ్యాలకు బానిసైన వారికి చికిత్స అందిస్తున్నారు. దాడి సమయంలో అక్కడ వందల సంఖ్యలో రోగులు ఉండటం వల్లే ప్రాణనష్టం ఎక్కువగా జరిగిందని అధికారులు తెలిపారు.

అయితే, పాకిస్థాన్ మాత్రం అఫ్గాన్ పౌరులపై తాము ఎలాంటి దాడులు చేయలేదని పేర్కొంది. ఆస్పత్రులను తాము లక్ష్యంగా చేసుకోలేదంటూ ఆరోపణలను ఖండించింది. కాబూల్‌తో పాటు తూర్పు ఆఫ్గానిస్థాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఆయుధ నిల్వ కేంద్రాలపైనే లక్ష్యంగా దాడులు జరిపామని పాకిస్థాన్ సైన్యం పేర్కొంది.

# తృటిలో తప్పించుకున్న ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ



**ఇరాన్ :** మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరుకున్న వేళ ఒక సంచలన వార్త వెలుగులోకి వచ్చింది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన మొజ్తబా ఖమేనీ.. అమెరికా జరిపిన ఒక భారీ వైమానిక దాడి నుంచి తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. కొన్ని సెకన్ల తేడాతో మృత్యువును జయించిన ఈ ఘటన ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. అసలేం జరిగి ందంటే. అమెరికా నిఘా వర్గాల సమాచారం ప్రకారం.. మొజ్తబా ఖమేనీ ప్రయాణిస్తున్న కాన్వా య్‌ను లక్ష్యంగా చేసుకుని అమెరికా డ్రోన్ లేదా వైమానిక దాడి జరిపినట్లు తెలుస్తోంది. ఆయన ప్రయాణిస్తున్న వాహనం ఆ ప్రాంతాన్ని దాటి వెళ్లిన కొన్ని క్షణాల్లోనే క్షిపణులు అక్కడ పడ్డాయి. ఈ దాడిలో మొజ్తబా ప్రయాణించిన మార్గంలోని భవనాలు, వాహనాలు పూర్తిగా ధ్వంసమ య్యాయి. ఒకవేళ కాన్వాయ్ మరికొన్ని సెకన్లు ఆలస్యమై ఉంటే, పరిస్థితి మరోలా ఉండేదని రక్షణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఎవరీ మొజ్తబా ఖమేనీఇటీవల మరణించిన ఇరాన్ అత్యున్నత నేత అయతుల్లా అలీ ఖమేనీ కుమారుడే మొజ్తబామృత్యువును జయించిన ఖమేనీ. ఇరాన్ రాజకీయాల్లో, సైనిక విభాగమైన 'ఇస్లామిక్ రివల్యూష నరీ గార్డ్ కార్ప్స్'లో ఈయనకు బలమైన పట్టుంది. ఇటీవల ఇరాన్ సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టాక.. అమెరికా, ఇజ్రాయెల్ నుంచి ఈయనకు ముప్పు పెరిగింది. ఈ దాడి విఫలమైనప్పటికీ.. ఇది ఇరాన్, అమెరికా మధ్య ప్రత్యక్ష యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని పలువురు విశ్లేషకులు అంటున్నారు. తమ నేతపై జరిగిన తాజా దాడికి ఇరాన్ తీవ్రంగా స్పందించే అవకాశం ఉంది.


# మోదీని కలిసిన వరుణ్ గాంధీ.. మళ్లీ యాక్టివ్ రాజకీయాల్లో పాల్గొనే అవకాశం



**న్యూఢిల్లీ:** పశ్చిమబెంగాల్‌తో సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలను ప్రకటించడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ మాజీ ఎంపీ వరుణ్ గాంధీ తన భార్య, కుమార్తెతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు కలుసుకున్నారు. ఆయన ఆశీస్సులు, మారదర్శకత్వాన్ని కోరుకు న్నారు. ప్రధానిని కలిసిన ఫోటోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. తమ మధ్య అర్థవంతమైన భేటీ జరిగిందని, భరోసా కలిగించే చక్కటి అనుభవం తనకు కలిగిందని వరుణ్‌గాంధీ పేర్కొన్నారు.ప్రధాని ఆశీస్సులు, మార్గదర్శకత్వం అందుకునేందుకు మోదీని కలవడం తన అదృష్టంగా భావిస్తున్నానని వరుణ్‌గాంధీ పేర్కొన్నారు. ఒక తండ్రి సమక్షంలో ఉన్నంత భరోసా తనకు కలిగిందని, ఈ దేశానికి, ప్రజలకు నిజమైన పరిరక్షకులుగా ప్రధాని నిలుస్తున్నారనే నమ్మకం మరింత బలపడిందని ఆ ట్వీట్‌లో తెలిపారు.బీజేపీతో కొద్దికాలంగా బలహీనపడిన సంబంధాలు మూడుసార్లు ఎంపీగా ఉన్న వరుణ్ గాంధీకి, బీజేపీకి మధ్య సంబంధాలు కొద్దికాలంగా బలహీనపడ్డాయి. 2009 నుంచి 2019 వరకూ ఆయన యూపీలోని పిలిభిత్ నియోజక వర్గానికి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. అయితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయనకు టిక్కెట్ ఇచ్చేందుకు పార్టీ నిరాకరించింది. ఆ సీటును జితిన్ ప్రసాదకు ఇవ్వడం, ఆయన గెలవడంతో కేంద్ర మంత్రి కావడం జరిగింది. వరుణ్ గాంధీ తల్లి, బీజేపీ సీనియర్ నేత మేనకా గాంధీకి సుల్తాన్‌పూర్ నుంచి బీజేపీ టిక్కెట్ ఇచ్చినప్పటికీ ఆమె ఓటమి పాలయ్యారు. కీలకమైన సంస్థాగత పదవుల నుంచి కూడా ఆమెను తొలగించడంతో బీజేపీకి, గాంధీ కుటుంబానికి మధ్య మరింత దూరం పెరిగింది. ప్రభుత్వ విధానాలను విమర్శించిన సందర్భాలు కూడా చోటుచేసుకు న్నాయి.తిరిగి రాజకీయాల్లోకి .వరుణ్ గాంధీ తాజాగా ప్రధానిని కలుసుకోవడం, ఆయన మార్గదర్శకత్వాన్ని కోరుకోరడం, ప్రధాని నాయకత్వంపై ప్రశంసలు కురిపించడం కీలక పరిణామంగా చెబుతున్నారు. తిరిగి పార్టీలో చురుకుగా పనిచేసే అవకాశం ఉందని చెబుతు న్నారు. ఉత్తరప్రదేశ్‌లో సంస్థాగత మార్పులు జరుగుతుండటం, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండటంతో మోదీని వరుణ్‌గాంధీ కలుసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో బీజేపీలో వరుణ్‌గాంధీ కీలక పాత్ర పోషించారు. జనరల్ సెక్రటరీగా, బెంగాల్ ఇన్‌చార్జిగా కూడా పనిచేశారు.

# ఎప్‌స్టీన్‌తో కేంద్రమంత్రి కూతురికి సంబంధాలంటూ వార్తలు దిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ:** కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ కుమార్తె హిమయాని పురీపై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై దిల్లీ హైకోర్టు కఠినంగా స్పందించింది. సెక్స్ కుంభకోణం నడిపిన ఎప్‌స్టీన్‌తో ఆమెకు సంబంధం ఉందంటూ ప్రచారం చేస్తున్న కంటెంట్‌ను 24 గంటల్లోగా తొలగించాలని కోర్టు మంగళవారం ఆదేశించింది. న్యాయ మూర్తి మినీ పుష్కర్ణ ఆ కేసును విచారిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. హిమయాని పురీకి అనుకూలంగా ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని కోర్టు అభిప్రాయపడింది. ఆ తప్పుడు ప్రచారం కొనసాగితే ఆమె ప్రతిష్ఠకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని పేర్కొంది. అందుకే తాత్కా లిక ఉపశమనం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.ఇకపై ప్రచారం చేయకు ండా!కోర్టు ఆదేశాల ప్రకారం, సోషల్ మీడియాలో హిమయాని పురీని ఎప్‌స్టీన్ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేస్తూ ఉన్న పోస్టులు, వీడియోలు, కథనాలను వెంటనే తొలగించాలి. యూజర్లు స్వయంగా వాటిని తొలగించకపోతే సంబంధిత ప్లాట్‌ఫామ్‌లు ఆ కంటెంట్‌ను బ్లాక్ చేయాలని కోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా ఇలాంటి ఆరోపణలను ఇకపై ప్రచారం చేయకుండా సోషల్ మీడియా వినియోగదారులను నిరోధించింది.ఈ కేసు హిమయాని పురీ




దాఖలు చేసిన పరువు నష్టం దావా నేపథ్యంలో వచ్చింది. తనపై సోషల్ మీడియాలో సమన్వయంతో కూడిన దుష్ప్ర చారం జరుగుతోందని ఆమె కోర్టును ఆశ్రయి ంచారు. ఈ ప్రచారం పూర్తిగా తప్పుడు, దురుద్దేశపూర్వకమని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. తన ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశంతో కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రూ.10 కోట్ల నష్టపరిహారం కోరుతూ ఆమె కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అంతేకాకుండా సంబంధిత వ్యక్తులు, సంస్థలు తమపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకుని నిర్బంధిత క్షమాపణ చెప్పాలని కూడా డిమాండ్ చేశారు.హిమయాని పురీ తన పిటిషన్‌లో కీలక అంశాలను ప్రస్తావించారు. ఫిబ్రవరి 22 నుంచి సోషల్ మీడియా వేదికలైన ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, లింక్డ్‌ఇన్‌తో పాటు పలు డిజిటల్ న్యూస్ ప్లాట్‌ఫామ్‌లలో తనపై తప్పుడు కథనాలు, వీడియోలు వైరల్ అవుతున్నాయని తెలిపారు. ఇవి పూర్తిగా అసత్యమని, ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు. తాను అంతర్జాతీయ స్థాయిలో లప్రొఫెషనల్ అని హిమయాని పురీ పేర్కొన్నారు. కేవలం మంత్రి కుమార్తె కావడమే తనపై దాడులకు కారణమైందని ఆమె వాదించారు.ఇక ఎప్‌స్టీన్ కేసు విషయానికి వస్తే, అతడిపై జరిగిన లైంగిక అక్రమ రవాణా కేసుల దర్యాప్తుకు సంబంధించిన వేల పేజీల పత్రాలు ఇటీవల ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ పత్రాల్లో ప్రముఖుల పేర్లు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో వివిధ ప్రచారాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే హిమయాని పురీ పేరును కూడా అనవసరంగా లాగినట్లు ఆమె కోర్టుకు వివరించారు. ఇదిలా ఉండగా, గతంలో మంత్రి హర్దీప్ సింగ్ పురీ ఎప్‌స్టీన్‌ను కలిసినట్టు వచ్చిన వార్తలపై కూడా ఆయన స్పందించారు. అంతర్జాతీయ శాంతి సంస్థలో పనిచేసిన సందర్భంలో మాత్రమే అతడిని కొన్నిసార్లు కలిశానని తెలిపారు. ఒకసారి మాత్రమే ఇమెయిల్ మార్పిడి జరిగిందని, ఎప్‌స్టీన్‌పై వచ్చిన ఆరోపణలతో తనకు ఎలాంటి సంబంధం లేదని అప్పట్లో స్పష్టం చేశారు.ఈ కేసులో హిమయాని తరఫున సీనియర్ న్యాయవాది మహేష్ జెత్మలాని వాదనలు వినిపించారు. హిమయాని పురీకి గ్లోబల్ స్థాయిలో ఉన్న ప్రతిష్టను కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన కోర్టుకు తెలిపారు. ఆమెపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అసత్యం, నిరాధారమని, దురుద్దేశంతో చేసినవని వాదించారు. కోర్టు తదుపరి విచారణను ఆగస్టుకు వాయిదా వేసింది. అప్పటివరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ ఘటన సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంపై న్యాయవ్యవస్థ తీసుకుంటున్న కఠిన వైఖరికి మరో ఉదాహరణగా నిలుస్తోంది. వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలిగించే నిరాధార ప్రచారాలను సహించబోమన్న సందేశాన్ని దిల్లీ హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది.


# ఆ నిబంధన సరికాదు ప్రసూతి సెలవులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

**న్యూఢిల్లీ:** చిన్నారులను దత్తత తీసుకునే మహిళలకు సంబంధించి ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దత్తత తీసుకున్న బిడ్డ వయసు మూడు నెలల కంటే తక్కువ ఉంటేనే ప్రసూతి సెలవులకు అర్హత అనే నిబంధన సరికాదని, దీనికి అనుమతించే సోషల్ సెక్యూరిటీ కోడ్ 2020లోని సెక్షన్ 60(4) రాజ్యాంగ విరుద్ధమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. చిన్నారి వయసుతో సంబంధం లేకుండా దత్తత తీసుకున్న సమయం నుంచి 12 వారాల పాటు ప్రసూతి సెలవులు తీసుకునేందుకు అర్హత ఉంటుందని తెలిపింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేననిస్పష్టంచేసింది.పితృత్వసెలవులను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్రానికి సుప్రీం కోర్టు సూచనదత్తత తీసుకున్న బిడ్డకు కన్న బిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదని, ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. నందూరి హంసనందిని అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ మేరకు తీర్పును ఇచ్చింది. ఈ క్రమంలోనే సామాజిక భద్రత చర్యగా పితృత్వ సెలవులను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్రాన్ని సుప్రీం కోర్టు సూచించింది.అయితే, 1961 నాటి మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఇంకా ఈ చట్టం ప్రకారం అర్హులైన మహిళలకు 26 వారాలు వేతనంతో కూడిన సెలవుకు హక్కు కల్పిస్తుంది. ఇది ప్రభుత్వ లేదా ప్రైవేట్



రంగంలోని అన్ని కార్యాలయాలకు వర్తిస్తుంది. పితృత్వ సెలవుపై ప్రైవేట్ రంగానికి సంబంధించి ఎలాంటి చట్టం లేకపోయినా, ప్రభుత్వ ఉద్యోగులకు 15 రోజుల వేతనంతో ఒకవేళప్రైవేట్‌రంగఉద్యోగులుఈప్రయోజనాన్ని పొందడానికి సరైన నిబంధనలులేవు.రుతుక్రమ తక్కువ చేసి చూపేలా ఈ తరహా వ్యాఖ్యలుఅంతకుముందు రుతుక్రమ సెలవులపైనా సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా విద్యార్థినులు, మహిళా ఉద్యోగులకు రుతుక్రమ సెలవులు తప్పనిసరి, భయాన్ని సృష్టించేలా, వారిని తక్కువ చేసి చూపేలా ఈ తరహా పిటిషన్లు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేరళలోని పాఠశాలలతో పాటు పలు ప్రైవేట్ కంపెనీలు ఇప్పటికే స్వచ్ఛందంగా మహిళలకు రుతుక్రమ సెలవులు ఇస్తున్న విషయాన్ని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీజేఐ, సంస్థలు స్వచ్ఛందంగా ఈ సెలవులు ఇస్తే అది అద్భుతమైన విషయమని అన్నారు. కానీ, చట్టప్రకారం దీన్ని తప్పనిసరి చేసిన ం మహిళలకు ఎవరూ ఉద్యోగాలు ఇవ్వరని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ, న్యాయవ్యవస్థల్లోనూ వారిని తీసుకోరని, దాంతో వారి కెరీర్ ముగుస్తుందని అన్నారు. పని ప్రదేశాల్లో మహిళల వృత్తిపరమైన ఎదుగుదలపై ఇలాంటి నిబంధనలు ప్రతికూల చూపుతాయని సుప్రీంకోర్టు పేర్కొంది.

# ఇండియాకు చేరుకున్న 'నందా దేవి'.. 46 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీతో గుజరాత్ వచ్చిన నౌక





**గుజరాత్ :** ఎల్పీజీ చమురు కలిగిన రెండో నౌక మంగళవారం గుజరాత్ పోర్టుకు చేరుకుంది. ఎల్పీజీ ట్యాంకర్లతో కూడిన ఎంటీ నందాదేవి అనే పేరుగల నౌక మంగళవారం గుజరాత్‌లోని వాడినార్ పోర్టుకు చేరుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నౌక హోర్ముజ్ జలసంధి నుంచి ఇక్కడికి రావడం విశేషం. ఇరాన్ యుద్ధం ప్రారంభమయ్యాక ఈ జలసంధి నుంచి ఇండియా చేరుకున్న రెండో నౌక ఇది. ఈ నౌకలో దాదాపు 46,500 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది.

ఈ నౌక నుంచి చమురును బదిలీ చేసే చర్యను వెంటనే ప్రారంభిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీన్‌దయాల్ పోర్ట్ అథారిటీ ఛైర్మన్ సుశీల్ కుమార్ సింగ్, నౌక వద్దకు చేరుకుని పరిస్తితిని సమీక్షించారు. నౌకలోని ట్యాంకర్ల నుంచి చమురును వెంటనే ఇక్కడి నౌకల్లోకి బదిలీ చేసి, చమురు యూనిట్లకు తరలించే ఏర్పాట్లు వేగవంతం చేయాలని సూచించారు. జామ్‌నగర్ సమీపంలోని వాడినార్ పోర్టు నుంచి ఇండియా అవసరాలకు సరిపడా చమురు భారీ స్థాయిలో దిగుమతి అవుతుంటుంది. మన దేశానికి అవసరమైన చమురును అందించడంలో ఈ పోర్టు చాలా కీలకం. ఇటీవల హోర్ముజ్ జలసంధి మార్గంలో రెండు భారతీయ నౌకలను ఇరాన్ అనుమతించిన సంగతి తెలిసిందే.శివాలిక్, నందా దేవి అనే నౌకలకు అనుమతించగా.. అందులో నందాదేవి ఇప్పుడు ఇండియా చేరుకుంది. శివాలిక్ నౌక సోమవారం ఇండియా చేరుకుంది. ఈ నౌకలో 40,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఇండియా చేరుకుంది. ఈ నౌకలు ఇండియా చేరుకునేందుకు ఇరాన్ తగిన సాయం అందించింది. ఇక 81,000 క్రూడాయిల్ కలిగిన జాగ్ లాడ్కి అనే నౌక ప్రస్తుతం మార్గమధ్యలో ఉంది. హోర్ముజ్ జలసంధి వద్ద ఇంకా 22 ఇండియన్ నౌకలు చిక్కుకున్నాయి.

# హర్యానాలో ఉత్కంఠ రేపిన రాజ్యసభ ఎన్నికలు

**చండీఘడ్:** హర్యానాలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో( ఉత్కంఠ పోరు సాగింది. అయితే బీజేపీ నుంచి సంజయ్ భాటియా, కాంగ్రెస్ పార్టీ నుంచి కరమ్‌వీర్ సింగ్ బోద్ విజయం సాధించారు. క్రాస్ ఓటింగ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో హర్యానా ఎన్నికలపై అందరి ఫోకస్ పడింది. ఆ రాష్ట్రం నుంచి రెండు సీట్లే ఖాళీ ఉండగా, ఇండిపెండెంట్ అభ్యర్థిగా సతీశ్ నందల్ పోటీ చేశారు. సతీశ్‌కు బీజేపీ మద్దతుగా నిలిచింది. సోమవారం అర్ధరాత్రి వరకు ఈ రేసు ఆసక్తికరంగా సాగింది.అర్ధరాత్రి సీఎం నయాబ్ సింగ్ సైని ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. విజయం సాధించిన ఇద్దరు అభ్యర్థులకు ఆయన





కంగ్రాట్స్ తెలిపారు. బీజేపీ మద్దతు ఇచ్చిన సతీశ్ నందల్ స్వల్ప తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో ఓడినట్లు సీఎం సైని పేర్కొన్నారు. అయిదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ చేశారని, మరో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఓట్లను అనర్హమైనవిగా ప్రకటించినట్లు సైని చెప్పారు. క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ నేత బీకే హరి ప్రసాద్ తెలిపారు.తమ అభ్యర్థిని ఓడించేందుకు బీజేపీ తీవ్రంగా ప్రయత్నించినట్లు కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హుడా ఆరోపించారు.కానీ ఆ అగ్నిపరీక్షలో నెగ్గినట్లు చెప్పారు.

# సమాజానికి చీడలా..డ్రగ్స్ మహమ్మారి !

ఉడ్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించు కోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచే యాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత శనివారం రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంచర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది.



అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చా నని బెంగళూరుకు చెందిన కౌశిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని శనివారం జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు. తెలంగాణ లో గతంలో సినీ రంగాన్ని కూడా మాదకద్రవ్యాల కేసు ఓ కుదుపు కుదిపింది. కానీ ఆ కేసు ఆచూకీ లేకుండా పోయింది. వీటిని ఇలాగే వదిలేస్తే రేపు సమాజానికి సవాల్‌గా మారుతుందని గుర్తించాలి. ఉడ్తా పంజాబ్ కాదు..ఉడ్తా తెలుగు రాష్ట్రాలుగా మారినా ఆశచర్యం లేదు. గంజాయి, డ్రగ్స్‌పై రాజకీయ కేసులే కాకుండా మామూలుగా కూడా ఎక్కడా ఎవరు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజం చెడిపోక ముందే మేల్కోవాలి.

# మరోమారు భగ్గుమన్న పసిడి ధర

- సగటున పది గ్రాములపై 1200 పెరుగుదల




**న్యూఢిల్లీ,మార్చి17:** గత కొంతకాలంగా తగ్గుతూ వస్తున్న పసిడి ధరలు మంగళవారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.1200ల మేర పెరిగింది. వెండి ధర కూడా సగటున రూ.5 వేల మేర ఎగబాకింది. ధరలు దిగివచ్చినప్పుడు వందల్లో దిగుతూ..పెరిగితే వేలల్లో పెరగడం గమనార్హం. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,58,620లకు ఎగబాకింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే రూ.1200ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.1100ల మేర పెరిగి రూ.1,45,400కు చేరుకుంది. నగరంలో వెండి ధర రూ.4 వేల మేర పెరిగింది. కిలో వెండి ప్రస్తుతం రూ.2.8 లక్షలు పలుకుతోంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,59,820గా ఉంది. ఢిల్లీలో రూ.1,58,770 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ పసిడి ధర రూ.1,58,620గా ఉంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర చెన్నైలో రూ.1,46,500గా, ఢిల్లీలో రూ.1,45,550గా ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో రూ.1,45,400గా ఉంది. చెన్నైలో కిలో వెండి రూ.2.8 లక్షలకు చేరుకోగా ఇతర ప్రధాన నగరాల్లో రూ.2.75 లక్షల వద్ద కొనసాగుతోంది.

# కాబూల్ ఆస్పత్రిపై దాడి పిరికిపంద చర్య

**అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి**

**పాక్ తీరును తీవ్రంగా తప్పుపట్టిన భారత్**


**న్యూఢిల్లీ,మార్చి17:** అఫ్గానిస్థాన్‌లోని కాబుల్ ఆసుపత్రిపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద, అమానుష చర్య అంటూ మండిపడింది. రంజాన్ వేళ ఇలాంటి దాడులకు పాల్పడటం దారుణమని విచారం వ్యక్తంచేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రకటనను విడుదల చేసింది. పాక్ ది అత్యంత పిరికిపంద, అమానవీయ చర్య. ఈ దారుణమైన మారణహోమాన్ని ఒక సైనిక ఆపరేషన్‌గా కప్పిపుచ్చుకునేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోంది. ఇది అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి. ఈ హేయమైన, నిర్లక్ష్యపూరిత చర్య ప్రాంతీయ శాంతి భద్రతలకు ప్రత్యక్ష ముప్పు. సరిహద్దుల ఆవల ఇలాంటి తీవ్రమైన హింసాత్మక చర్యలతో.. తమ అంతర్గత వైఫల్యాలను పాక్ ఇతరులపై నెట్టాలని చూస్తోంది. పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడికి పాల్పడటం మరింత దారుణం. ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలి. పాకిస్థాన్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దాడులను తక్షణమే అడ్డుకోవాలని భారత విదేశాంగ శాఖ తమ ప్రకటనలో పేర్కొంది. అఎ÷-గానిస్థాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక



సమగ్రతకు భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ విపత్కర సమంలో ఆ దేశ ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చింది. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. మాదక ద్రవ్యాలకు బానిసైన వారికి చికిత్స అందిస్తున్న కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై సోమవారం రాత్రి పాక్ వైమానిక దాడులు చేపట్టింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 400 మంది మరణించినట్లు అప్గానిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. దాడి కారణంగా భవనం పూర్తిగా ధ్వంసమైంది.

# ధరలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, సామ్రాజ్యవాదం

మొత్తానికి ఈ వారంలో ముడి చమురు అంతర్జాతీయ ధర బ్యారెల్‌కు వంద డాలర్ల హద్దు దాటేసింది. 110 డాలర్లకు చేరింది కూడా. ఇరాన్ మీద సామ్రాజ్యవాదుల దాడి ప్రారంభం అవడానికి ముందు వరకూ ముడిచమురు ధర బ్యారెల్‌కు 69 డాలర్లుగా ఉండేది. అందుచేత కేవలం ఒక్క వారంలో అమాంతం ఇంతలా పెరిగిపోవడం చాలా తీవ్రమైన విషయం. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడం వలన వాస్తవంగా ఏర్పడిన చమురు సరఫరా కొరత వలన పెరిగిన ధర కన్నా, చమురు కొరత ఏర్పడబోతోందన్న ముందస్తు అంచనాల వలన పెరిగిన ధర ఎక్కువ. 1973 నాటి పెరుగుదలకు ఇది పూర్తిగా భిన్నం. అప్పుడు ధర పెరుగుదలకు చమురు కొరత కారణం కాదు. చమురు ఉత్పత్తి దేశాలు ముడి చమురు ధరను పలు రెట్లు పెంచివేయడం కారణం. 2008లో, 2022లో కూడా చమురు ధరలు పెరిగాయి. కాని వాటికన్నా కూడా ప్రస్తుత పెరుగుదల విభిన్నమైనది. 2008లో గాని, 2022లో గాని చమురు ధరలు పెరగడం స్వల్పకాలిక స్వభావం కలిగినవి. 2008లో చైనా నుండి చమురుకు డిమాండ్ పెరిగింది. నైజీరియా నుండి, పశ్చిమాసియా నుండి చమురు సరఫరాలకు అంతరాయం ఏర్పడింది. ఈ రెండు కారణాలూ స్వల్పకాలికమైనవే. అందుకే ఆ పెరుగుదల నిలవలేదు. అదేవిధంగా 2022లో కూడా జరిగింది. అప్పుడు ఉక్రెయిన్ యుద్ధం సాకుతో రష్యాపై అమెరికా ఆంక్షలు విధించింది. కాని రష్యా ఆ ఆంక్షలను బేఖాతర్ చేసి తన చమురు సరఫరాలో ఎక్కువ భాగాన్ని కొనసాగించింది. దానికి తోడు అమెరికా నుండి కూడా ముడి చమురు యూరపు దేశాలకు సరఫరా అయింది. అయితే దాని ధర ఎక్కువ. ఏమైనా, ఆ పెరుగుదల కూడా ఎక్కువ కాలం కొనసాగలేదు.ఇప్పుడు ధర పెరగడానికి కారణం అమెరికా-ఇజ్రాయిల్ తన మీద సాగిస్తున్న దాడికి ఇరాన్ నుంచి వచ్చిన ప్రతిస్పందన. ఈ యుద్ధం కొనసాగినంత కాలమూ పెరిగిన చమురు ధర కూడా అలానే కొనసాగుతుంది. ఈ యుద్ధం ముగిసేది ఎప్పుడో కనుచూపు మేరలో కానరావడం లేదు. హోర్ముజ్ జలసంధి ద్వారా ఒక్క ఇరాన్ సరఫరాలే కాదు, అనేక దేశాల నుండి సరఫరాలు రవాణా అవుతాయి. వాటన్నింటి మొత్తం కలిపితే రష్యా నుండి సరఫరా అయ్యే ముడి చమురు కన్నా రెట్టింపు ఉంటుంది. ఇటువంటి సమయంలో చమురు ధరల విషయంలో స్పెక్యులేషన్‌ను చల్లార్చేబదులు, డొనాల్డ్ ట్రంప్ ఆ సమస్యను కొట్టిపారేశాడు. యుద్ధం ద్వారా సాధించవలసిన లక్ష్యాలతో పోల్చినప్పుడు "ఈ పాటి చిన్న మూల్యం" చెల్లించక తప్పదు అన్నాడు.ముడి చమురు ధరల పెరుగుదల ఇదే విధంగా కొంత కాలం పాటు కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మీద దాని ప్రభావం చాలా ప్రగాఢంగా పడుతుంది. చమురు ఉత్పత్తుల




కొనుగోలు చేసే వినియోగదారుల మీద ప్రత్యక్షంగా భారం పడి ద్రవ్యోల్బణానికి దారి తీయడం జరుగుతుంది. దానికన్నా ముఖ్యంగా చమురు ఇంధనాన్ని ఉపయోగించి చేసే అనేక ఉత్పత్తుల, సేవల ధరలు కూడా పెరుగుతాయి. ఎరువుల ధరలు పెరుగుతాయి. వాటిని ఉపయోగించేది వ్యవసాయంలో. అందుచేత ఆహారధాన్యాల ధరలు పెరుగుతాయి (రైతులకు లభించే ధరలు తగ్గిపోకుండా ఉంటే). ఇవిగాక, అన్ని సరుకుల రవాణా చార్జీలు పెరుగుతాయి. దాంతో ద్రవ్యోల్బణానికి గట్టి ఊపు వస్తుంది.అమాంతం వచ్చిపడిన అదనపు లాభాల వలన ప్రయోజనం పొందినవారు వాటిని బ్యాంకుల్లో భద్రంగా దాచుకుంటారు. అందువలన వారి అదనపు ఆదాయం నుండి మార్కెట్ లోకి అదనపు డిమాండ్ రూపంలో వచ్చేది ఏమీ ఉండదు. కాని ధరలు పెరిగినందువలన తక్కినవారు తమ డిమాండ్‌ను కుదించుకోవలసి వస్తుంది. అందువలన ప్రపంచం మొత్తం మీద డిమాండ్ కుదించుకుపోతుంది. దాని వలన ప్రపంచవ్యాప్తంగా ఆర్థికమాంద్యం పెరుగుతుంది. ఒకవేళ చమురు ఉత్పత్తిదారులు కావాలనే ఈ ధర పెరుగుదల తెచ్చిపెట్టారనుకోండి (1970 దశకంలో మాదిరిగా). అప్పుడు ఆ ధరల పెరుగుదల వలన నష్టపోతున్న దేశాల ప్రభుత్వాలు తమ దేశాల్లో ఆర్థిక మాంద్యం పెరిగిపోకుండా నివారించడానికి తమ తమ స్థూల డిమాండ్‌ను పడిపోకుండా నిలబెట్టవచ్చు.అందుకు అవసరమైన ద్రవ్య విధానాన్ని, నగదు సరఫరా విధానాన్ని చేపట్టవచ్చు (అయితే 1970 దశకంలో ప్రభుత్వాలు ఏవీ ఇలా చేయ లేదనుకోండి). కాని చమురు సరఫరాకే కొరత ఏర్పడి దానివలన ముడిచమురు ధర పెరిగినప్పుడు నెలకొనే ఆర్థిక మాంద్యాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టడం సాధ్యం కాదు. వాస్తవానికి చమురు సరఫరాలో కొరత ఏర్పడి నప్పుడు దానిని అధిగమించడానికి ఆర్థిక మాంద్యమే పరిష్కారం అవుతుంది. అందుచేత ఇప్పుడు ముడిచమురు ధర పెరిగినందువలన ద్రవ్యోల్బణంతో కూడిన ఆర్థిక మాంద్యం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనివార్యంగా తలెత్తుతుంది. ఈ ఆర్థిక మాంద్యం చమురు ఉత్పత్తి దేశాలతో సహా అన్నింటిలోనూ తలెత్తుతుంది.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన

**- విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు**
**- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు**



**కొడంగల్ మార్చి 18 :** సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన షీటీం కళ బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, వికారాబాద్ జిల్లా కొడంగల్, మండలం అంగడి రాయచూర్, జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షీటీం ఇన్చార్జి నర్సింలు, మాట్లాడుతూ... విద్యా ర్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుక ూవచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**- బాల్య వివాహాలు నేరం**

చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**- మత్తు పదార్థాలు హానికరం**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పొరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు
సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, షీ టీం కళాబృందం, సభ్యులు సావిత్రి, శోభా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి

**- ప్రభుత్వ ప్ర2న2జా వ్యతిరేక విధానాలకు నిరసనగా**
**- తహసిల్దారులకు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు**





**పరిగి మార్చి 18 :** ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దోమ, కులకచర్ల, మండలాల బిజెపి అధ్యక్షులు గుడాల వెంకటేష్, బొంగు మల్లేష్, ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దారులకు వినతిపత్రం అందజేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు, ఈ సందర్భంగా టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, స్థానిక సర్పంచ్ వర్వాళ్ళ అంజిలయ్య, మాట్లాడుతూ.. రైతులకు సకాలంలో పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారని, వెంటనే 3 విడతల రైతు భరోసా' నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**- నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెయ్యాలి..**
**గుడాల వెంకటేష్**

అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం వెంటనే నిధులు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని కుల్కచర్ల మండల బిజెపి అధ్యక్షులు గుడాల వెంకటేష్, మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయలు వెంటనే అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రజా సమస్యలను యుద్ధప్రతిపాదికన పరిష్కరించాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.

**- వెంటనే పెన్షన్ల మంజూరు చేయాలి.**
**- బొంగు మల్లేష్**

అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఒంటరి మహిళలకు కొత్త పెన్షన్లు మంజూరు చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోందని మండిపడిన దోమ మండల బిజెపి అధ్యక్షులు బొంగు మల్లేష్,నిరుద్యోగులకు ఇస్తున్న 2 లక్షల ఉద్యోగాలు మరియు నిరుద్యోగ భృతి వెంటనే విడుదల చేయాలని మల్లేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట రామిరెడ్డి, చాపల గూడెం సర్పంచ్ స్వప్న గోపాల్, చేపలగూడెం ఉపసర్పంచ్ గండి సిద్దయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సీత్వ బాలరాజ్ బిజెపి నాయకులు
వెంకటయ్య, తిరుపతి గణేష్, సంతోష్,కాషాయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రెడిట్ కార్డ్ యూజర్స్ త్వరగా మేల్కోండి.. ఏప్రిల్ నుంచి మారుతున్న నిబంధనలు




మీరు క్రెడిట్ కార్డ్ వాడుతున్నారా అయితే ఏప్రిల్ 1 నుంచి మీ కార్డ్ ప్రయోజనాల్లో కొన్ని ముఖ్యమైన కోతలు పడనున్నాయి. బ్యాంకింగ్ రంగంలో లాభదాయకతను పెంచుకోవడానికి, నిర్వహణ ఖర్చులను తగ్గించుకోవడానికి వంటి దిగ్గజ బ్యాంకులు తమ రివార్డ్ సిస్టమ్‌ను మారుస్తున్నాయి.

కీలకాంశాలు:

1. ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ ఇకపై కేవలం కార్డ్ ఉంటే సరిపోదు. గత మూడు నెలల్లో లేదా నిర్దిష్ట కాలంలో ఇంత మొత్తం ఖర్చు చేస్తేనే ఉచిత లాంజ్ యాక్సెస్ లభిస్తుంది.
2. రివార్డ్ పాయింట్ల విలువ తగ్గింపు: గతంలో ఒక పాయింట్‌కు రూ.1 వచ్చే చోట, ఇప్పుడు దాని విలువను రూ. 0.50 లేదా అంతకంటే తక్కువకు తగ్గించే అవకాశం ఉంది.
3. మినహాయింపులు అద్దె చెల్లింపులు ఇన్సూరెన్స్ ప్రీమియంలు, విద్యా ఫీజులు, ప్రభుత్వ సేవలకు చేసే చెల్లింపులపై ఇకపై రివార్డ్ పాయింట్లు లభించకపోవచ్చు.
4. మైల్‌స్టోన్ బెనిఫిట్స్: నిర్ణీత వార్షిక ఖర్చుపై ఇచ్చే గిఫ్ట్ వోచర్లు లేదా బోనస్ పాయింట్లను బ్యాంకులు తగ్గిస్తున్నాయి.
5. యూటిలిటీ బిల్లులపై పరిమితి: విద్యుత్, నీరు వంటి బిల్లుల చెల్లింపులపై వచ్చే క్యాష్‌బ్యాక్ లేదా రివార్డులపై నెలవారీ పరిమితులు విధిస్తున్నారు.

వినియోగదారులు ఏం చేయాలినోటీసులను గమనించండి: మీ బ్యాంక్ నుండి వచ్చే ఈమెయిల్స్ లేదా ూమీలను జాగ్రత్తగా చదవండి. ఏప్రిల్ 2026 నుండి అమలయ్యే కొత్త చార్జులను పరిశీలించండి.
పాయింట్లను వాడేయండి: మీ పాయింట్ల విలువ తగ్గకముందే వాటిని వోచర్లు లేదా షాపింగ్ కోసం రిడీమ్ చేసుకోవడం మంచిది.కార్డ్ పోర్ట్‌ఫోలియో మార్చుకోండి: మీ ఖర్చులకు అనుగుణంగా ప్రయోజనాలు లేకపోతే, వేరే మెరుగైన కార్డ్‌కు మారడం లేదా అనవసరమైన కార్డ్‌లను క్లోజ్ చేయడం ఉత్తమం.మీ నిర్దిష్ట క్రెడిట్ కార్డ్ ఈ జాబితాలో ఉందో లేదో తెలుసుకోవడానికి మీ బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి.

## నేడు మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**- మైనార్టీ సోదరులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలి**
**- పరిగి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రసూల్**



**పరిగి మార్చి 18 :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా, పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, ఆధ్వర్యంలో బుధవారం పరిగి పట్టణంలోని బృందావన్ గార్డెన్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరుగుతుంది. కాబట్టి పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా మం డలాలు గ్రామాల నుండి మైనార్టీ సోదరులు, భారీ సంఖ్యలో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని పరిగి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రసూల్ అన్నారు. సందర్భంగా రసూల్ మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని, రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నాయకులు, మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రసూల్ కోరారు.

## షాకిచ్చిన పసిడి.. భారీగా పెరిగిన ధరలు




గత కొంతకాలంగా తగ్గుతూ వస్తున్న పసిడి ధరలు మంగళవారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.1200ల మేర పెరిగింది. వెండి ధర కూడా సగటున రూ.5 వేల మేర ఎగబాకింది

గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,58,620లకు ఎగబాకింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే రూ.1200ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.1100ల మేర పెరిగి రూ.1,45,400కు చేరుకుంది. నగరంలో వెండి ధర రూ.4 వేల మేర పెరిగింది. కిలో వెండి ప్రస్తుతం రూ.2.8 లక్షలు పలుకుతోంది.

ఇక చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,59,820గా ఉంది. ఢిల్లీలో రూ.1,58,770 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ పసిడి ధర రూ.1,58,620గా ఉంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర చెన్నైలో రూ.1,46,500గా, ఢిల్లీలో రూ.1,45,550గా ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో రూ.1,45,400గా ఉంది. చెన్నైలో కిలో వెండి రూ.2.8 లక్షలకు చేరుకోగా ఇతర ప్రధాన నగరాల్లో రూ.2.75 లక్షల వద్ద కొనసాగుతోంది.

## 3 రోజుల తర్వాత లాభాల్లోకి.. మళ్లీ 75,000 పైకి ఇండెక్స్

**23,400 ఎగువకి నిఫ్టీ**




గత వారం వరుసగా మూడు రోజులు భారీ నష్టాలను చవిచూసిన భారత స్టాక్ మార్కెట్‌కు ఎట్టకేలకు ఊరట లభించింది. సోమవారం ట్రేడింగ్‌లోనూ రోజంతా లాభ, నష్టాల మధ్య ఊగిసలాడిన ప్రామాణిక ఈక్విటీ సూచీలు.. ఆఖరి గంటలో ఇన్వెస్టర్లు బ్లూచిప్ బ్యాంకింగ్ షేర్లలో వాల్యూ బైయింగ్‌కు పాల్పడటంతో భారీగా లాభపడ్డాయి. సెన్సెక్స్ 938.93 పాయింట్ల (1.26 శాతం) వృద్ధితో 75,502.85 వద్ద ముగిసింది. సూచీ 73,949.76 వద్ద నమోదు చేసిన ఇంట్రాడే కనిష్ఠ స్థాయితో పోలిస్తే 1553 పాయింట్లు పుంజుకుంది. నిఫ్టీ 257.70 పాయింట్ల (1.11౹) లాభంతో 23,408.80 వద్ద స్థిరపడింది. ఈక్విటీ ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.75,000 కోట్లకు పైగా పెరిగి రూ.430.57 లక్షల కోట్లకు (4.66 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది.

బంగారం, వెండి దిగొస్తున్నాయ్..విలువైన లోహాల ధరలు క్రమంగా దిగొస్తు న్నాయి.ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం ధర సోమవారం రూ.2,950 తగ్గి రూ.1,60,250 వద్దకు జారింది. కిలో వెండి రూ.9,000 తగ్గుదలతో రూ.2,26,500 ధర పలికింది. బులియన్ అంతర్జాతీయ విపణిలో వీటి ధర లు గణనీయంగా తగ్గడమే ఇందుకు కారణం. ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ ఒక దశలో 5,000 డాలర్ల దిగువకు జారుకోగా.. సిల్వర్ 80 డాలర్ల స్థాయిలో ట్రేడైంది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ముడి చమురు భగ్గుమంటున్న నేపథ్యంలో అమెరికన్ డాలర్లు, బాండ్లకు డిమాండ్ పెరిగింది. అలాగే, క్రూడ్ దెబ్బకు మార్కెట్లో వస్తు ధరలు పెరగవచ్చని, ధరాఘాతాన్ని కట్టడి చేసేందుకు అమెరికన్ ఫెడ్ రిజర్వ్ సహా ఆయా అభివృద్ధి చెందిన దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు ప్రామాణిక వడ్డీ రేట్లను మళ్లీ పెంచవచ్చన్న అంచనాలున్నాయి.

ఈ రెండు అంశాల కారణంగా ఇన్వెస్టర్లు గోల్డ్, సిల్వర్‌లో పెద్ద ఎత్తున లాభాల స్వీకరణకు పాల్పడుతున్నారని విశ్లేషకులు తెలిపారు.

# లింగపాలెం మండలంలో సారా భట్టీలపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు.






**ఏలూరు జిల్లా :**డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ౘ ఎక్సైజ్ ఏలూరు శ్రీమతి .శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ౘ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏఏలూరు శ్రీ. కె.వి.యన్.ప్రభు కుమార్ , DPEO ఏలూరు జిల్లా శ్రీ.ఆవులయ్య గారు ఆదేశాల ప్రకారం చింతలపూడి స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది కలిసి ఎక్సైజ్ నేరముల కొరకు దాడులు నిర్వహించగా లింగపాలెం మండలం వెస్టర్డ్ వెల్ గ్రామానికి చెందిన ఈడ వెంకటేశ్వరరావు అను వ్యక్తి వద్ద నుండి (01) లీటరు నాటు సారాయి ని స్వాధీనపరచుకుని అతనిపై కేసు నమోదు చేయడమైనది అలాగే లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన పరస సీత అను మహిళ ను మండల తహసీల్దార్ వారు ఎదుట హాజరు పరచగా, మండల మెజిస్ట్రేట్ వారు 129 దీచీూా చట్టం ప్రకారం బైండ్ ఓవర్ బాండ్ విధించారు ఈ దాడుల లో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ లు అబ్దుల్ ఖలీల్ , ఎస్ ఐ. జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ.పి.అశోక్ తెలిపినారు.

# యాడికి విద్యార్థిని ఇంజనీరింగ్ క్యాంపస్ జేఎన్టీయూ తరపున ఎంపిక






**యాడికి మార్చి 17** యాడికి విద్యార్థిని రాజ సాయిమణి కీర్తన గంగవరం అరుదైన గౌరవంలి రవీంద్ర ఇంజనీరింగ్ ఉమెన్స్ ఇంజనీరింగ్ క్యాంపస్ జేఎన్టీయూ తరపున ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్ కు నాగాలాండ్ రాష్ట్రం రాజధాని తిమ్మాపూర్ కు ఇండియన్ గవర్నమెంట్ తరపున ఆంధ్ర ప్రదేశ్ విభాగంలో నలుగురిలో ఒకరిగా ఎంపికైన కీర్తన (గుడ్ ఇంప్రెషన్ స్పీచ్) మంచి వ్యాఖ్యాత గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని కీర్తన తండ్రి గంగవరం శ్రీధర్ తెలియజేశారు కీర్తనకు మొత్తం వచ్చిపోయే ఖర్చులు అకామినేషన్ అంతా కేంద్ర ప్రభుత్వమే చూసుకుంటుందని తెలియజేశారు

# అన్నమయ్య జిల్లా సర్వేర్ల జిల్లా సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాసులు నాయక్



**పుంగనూరు 17మార్చ్ :** పుంగనూరు మండల సర్వేర్ శ్రీనివాసులు నాయక్ ను అన్నమయ్య జిల్లా సర్వేర్ల జిల్లా సంఘ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు పుంగనూరు దళిత సంఘాల నేతలు ఆయన ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు రాజా అశోక్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులుగా ఐజే కోటయ్య సెక్రెటరీగాపు కొండ సాంబశివరావు ఏకగ్రీవంగా ఎన్నుకుంటాం జరిగింది



**ఎన్టీఆర్ జిల్లా మార్చి 17**
జగ్గయ్యపేట పట్టణంలో ఉక్కు కళా వేదిక లోఏపీయూడబ్ల్యూజే ఎన్నిక నిర్వహించారు ఈ ఎన్నికలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షలుగా ఐజే కోటయ్య , జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శులుగా .పులికొండ సాంబశివరావు జగ్గయ్యపేట నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా నాగేశ్వరరావు (నాయుడు) వీరిని ఏకగ్రహంగా జగ్గయ్యపేట నియోజకవర్గానికి ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సీనియర్ జర్నలిస్టులు మూడు మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాల్గొని అభినందించారుం

# వంద శాతం ఇంటి పన్ను వసూళ్లే ధ్యేయంగా పనిచేయండి

## స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి



**తంబళ్లపల్లె మార్చి 17 ;**తంబళ్లపల్లె మండలం లో పంచాయతీల కార్యదర్శిలు 100% ఇండ్ల పన్ను వసూళ్లే ధ్యేయంగా పనిచేయాలని హెచ్చరించారు. మంగళవారం ఆయన తంబళ్లపల్లె మండల కేంద్రంలో పంచాయతీ ఇండ్ల పన్ను వసూళ్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఇండ్ల పన్ను సకాలంలో చెల్లించి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని స్పెషలాఫీసర్ కోరారు. ఈ సందర్భంగా పలువురు మండల కేంద్రంలోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి కృషి చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, కార్యదర్శి శ్రీనివాసులు, పద్మావతి, భాస్కర్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం :**గతంలో భారీ వర్షాలకు తెగిన చెరువు.. మరమ్మతులు చేస్తామని అప్పట్లో హామీఇచ్చారని ఇప్పుడు 86లక్షలతో రెడ్డివారి కుంట చెరువు మరమ్మతులకు భూమి పూజచేసారు పంచసూత్రాల అమలుతోనే వ్యవసాయానికి కొత్త ఊపిరి రైతన్న.మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మరోసారి ప్రజలకిచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. కనగానపల్లి మండల కేంద్రంలోని రెడ్డి వారి కుంట చెరువు 2024లో అక్టోబర్ 21న కురిసిన అతి భారీ వర్షాలకు తెగిపోయింది. అప్పట్లో భారీగా నష్టం వాటిల్లింది. జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే సునీత చెరువును పరిశీలించారు. చెరువుకు మరమ్మతులు చేయించి. శాశ్వత పరిష్కారం చూపిస్తామని గ్రామస్థులకు, రైతులకు ఆ రోజు హామీ ఇచ్చారు. చెరువు మరమ్మతుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని పలుసార్లు విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో డీఎంఎఫ్ గ్రాంట్ 86లక్షలు మంజూరైంది. ఇందుకు సంబంధించిన పనులను మంగళవారం ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నెట్టెం వెంకటేష్, వేపకుంట సుధాకర్, కన్వీనర్ పోతలయ్య ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు, ఈఈ సురేంద్ర నాథ్ రెడ్డి, డిఈ దేవదాసు, ఏఈఈలు మురళి, రమేష్ తదితరలు పాల్గొన్నారు. పనులు ప్రారంభం అనంతరం చెరువును పరిశీలించి.. స్థానిక రైతులతో మాట్లాడారు. ఈపనులు వచ్చే ఆగష్టులోపు పూర్తి చేయాల్సి ఉందని.. వర్షాకాలం లోపు పూర్తి చేస్తే నీరు నిల్వ ఉండేందుకు అవకాశం ఉంటుందని సూచించాగా వచ్చే రెండు నెలల్లోనే మరమ్మతులు పూర్తి చేస్తామని అధికారులు, కాంట్రాక్టర్ తెలియజేశారు.మరమ్మతు పనులకు ఎక్కడా ఆటంకాలు ఉండ కూదని.. వేగంగా సాగేలా చూడాలని స్థానికులకు సూచించారు.







ఇచ్చిన మాట ప్రకారం చెరువు మరమ్మతు పనులు ప్రారంభం కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.పంచసూత్రాల గురించి ప్రతి రైతు తెలుసుకోవాలని పంచ సూత్రాల అమలుతోనే రాష్ట్రంలో వ్యవసాయానికి కొత్త ఊపిరి వస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఆమె కనగానపల్లి మండల కేంద్రంలో పర్యటించారు. రైతులతో గ్రామంలో తిరుగుతూ వ్యవసాయానికి సంబంధించిన అవగాహన కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అలాగే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. స్థానికంగా ఉన్న ఎరువుల దుకాణాన్ని కూడా ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచసూత్రాల అమలుతో రాష్ట్ర వ్యవసాయానికి కొత్త ఊపిరి పోస్తున్నారన్నారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. ముఖ్యంగా రైతులంతా ఒకే రకం పంటలు వేసుకోవద్దని సూచించారు. ఒక్కోసారి ధరలు ఎక్కువగా ఉన్నాయని అంతా ఒకే పంట వేసుకుంటే చివరకు ధరలు తగ్గిపోతాయన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. అలాగే నీరు ఎంత మేర ఉంది..పంటలకు సరిపోతుందా లేదా అన్నది కూడా చూసుకోవాలన్నారు. అలాగే పంటలకు చీడపీడలు వస్తే.. అధికారుల సలహాలు లేకుండా పురుగుల మందులు వాడి నష్టపోవద్దన్నారు. అధికారులు, సిబ్బంది కూడా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సూచించారు. రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుతో పాటు మార్కెట్‌లో అధిక ధరలు లభించే పంటలు సాగు చేసేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మూడు విడతల్లో జమ చేశారన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులను ప్రోత్సహిస్తూ నీటి వినియోగాన్ని తగ్గించే చర్యలు చేపట్టారని వివరించారు.

# ఘనంగా పునీత్ రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు

**రాయదుర్గంలో దివంగత డాక్టర్ పునీత్ రాజకుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన ఈడిగ సంఘం సభ్యులు మరియు అభిమానులు.**

**రాయదుర్గం మార్చి 17**రాయదుర్గం పట్టణంలోని గాంధీ విగ్రహం దగ్గర డాక్టర్ పునీత్ రాజకుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన ఈడిగ సంఘం సభ్యులు మరియు అభిమానులు. పెద్దఎత్తున పాల్గొన్న డాక్టర్ పునీత్ రాజకుమార్ అభిమానులు.రాయదుర్గం లో రెండవ సారి డాక్టర్ పునీత్ రాజ్ కుమార్ సందర్భంగా గాంధీ విగ్రహం దగ్గర అన్నదానం కార్యక్రమం, ప్రభుత్వ అస్పత్రి నందు రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపినిచేసిన ఈడిగ సంఘం సభ్యులు మరియు అభిమానులు.డాక్టర్ పునీత్ రాజకుమార్ పుట్టినరోజు సందర్భంగా గాంధీ విగ్రహం దగ్గర రాయదుర్గం ౹ా× ప్రసాద్ మరియు ఈడిగ సంఘం సభ్యులు, అభిమానులు డాక్టర్ పునీత్ రాజకుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి,కేక్ కత్తిరించి అందరికి స్వీట్లు కేక్ పంచడం జరిగింది.గాంధీ విగ్రహం దగ్గర 500 మందికి అన్నదానం స్వీట్ కేసరి బాత్ మరియు అన్నదానం చేయడం జరిగింది ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ పునీత్ రాజకుమార్ చేసిన సేవకార్యక్రమాల గురించి తెలియజేశారు.




అనాధ ఆశ్రమాలు, వృద్ధాశ్రమలు, గోశాలలు, పేద విద్యార్థులను దత్తత తీసుకొని చదివించడం,ఇంకా అనేక సేవకార్యక్రమాలు చేసిన మహనీయుడు డాక్టర్ పునీత్ రాజకుమార్ అని తెలియజేశారు. సేవ భారత్ ట్రస్ట్ అధ్యక్షులు గంగారామ్ మాట్లాడుతూ డాక్టర్ పునీత్ రాజకుమార్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఏరోజు నేను ఇది చేశాను, అది చేశాను అని చొప్పుకోకుండా చాలా సింపుల్ గా ఉంటూ పెద్ద పెద్ద సేవా కార్యక్రమాలు చేసిన మహనీయుడు దివంగత పునీత్ రాజకుమార్ అని కొనియాడారు.ఈ కార్యమానికి విచ్చేసిన పెద్దలకు శాలువాలు పూలహారాలతో సన్మానించడం జరిగింది.ఈడిగ సంఘం సభ్యులు మాట్లాడుతూ గత సంవత్సరం డాక్టర్ పునీత్ రాజకుమార్ పుట్టినరోజు వేడుకలు ప్రారంభించినాము, ఇది రెండవ సంవత్సరం, ఇలాగే ప్రతి సంవత్సరం డాక్టర్ పునీత్ రాజకుమార్ పుట్టినరోజు వేడుకలు జరుపుతామని ఇందుకు సహకరిస్తున్న ఈడిగ సంఘం సభ్యులకు మరియు అభిమాను లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని ఈడిగ సంఘం సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఖ.దీ. అశోక్, మరిస్వామి, మారుతీ, కేశవ, ఆంజనేయులు,నీలాధర, సిద్దప్ప, రమేష్, కుమార్, గంగారామ్,రంగనాథ్, చంద్ర, దివాకర్, దిలీప్, మురళి, గంగధర, రమేష్, హరీష్, మల్లి, రామకృష్ణ మరియు ఈడిగ సంఘం సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ యువత తమ జీవితాలను ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు

**ఏలూరు, మార్చి 17..**అందుకు అవసరమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెండుగా కల్పించేందుకు కూటమి ప్రభుత్వాధినేతలు విశేషంగా కృషిచేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఏలూరు అశోక్ నగర్ కేపిడిటి హైస్కూల్ ఆడిటోరియంలో మంగళవారం నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లోని 21 ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ జాబ్‌మేళాలో అభ్యర్థుల ఎంపికలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఇచ్చిన హామీలో భాగంగా 20లక్షల మంది యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందన్నారు. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ధ్యేయంతో ముందడుగు వేస్తున్నారన్నారు. గతంలో అర్హులు ఉద్యోగాలను వెతుక్కుంటూ వెళ్ళేపరిస్థితి ఉండేదని, కూటమి



ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హతకలిగిన అభ్యర్థులను వెతుక్కుంటూ ఉద్యోగావకాశాలే క్యూ కడుతున్నాయన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ,,, అర్హతలకు తగ్గ అనుభవాన్ని గడించిన అనంతరం సొంత ఆలోచనలకు ప్రాధాన్యతనిస్తే బావుంటుందని ఆయన హితవు పలికారు. జాబ్‌మేళాల్లో ఉద్యోగాలు పొందిన వారంతా ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఎమ్మెల్యే చంటి ఆకాంక్షించారు.



మొత్తం 14 96 ఉద్యోగాలకు అవకాశం కల్పిస్తే 352 మంది తమ వివరాలు పోర్టల్లో నమోదు చేయించుకున్నారని, వారిలో 175 మందికి ఈరోజు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని తెలిపారు. అనంతరం ఆయన ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి కె. ప్రవీణ్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు బెల్లపుకొండ కిషోర్, లంకపల్లి మాణిక్యాలరావు, ఆర్ఎస్ఆర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# రేణిగుంటలో దొంగలు అరెస్ట్

**రేణిగుంట మార్చి 17:**రేణిగుంట మండలంలో జరిగిన దోపిడీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి దోపిడీ చేసిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి క్రైమ్ నంబర్ 58/2026 కింద బి ఎన్ స్ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం, పాత రేణిగుంట రోడ్డు అంకమనాయుడు మిట్టకు వెళ్లే రైల్వే గేటు వద్ద 17వ తేదీ ఉదయం రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్. జయచంద్ర ఆధ్వర్యంలో, ఎస్ఐ కె. ధర్మారెడ్డి మరియు సిబ్బంది కలిసి నిందితులను అరెస్ట్ చేశారు.అరెస్ట్ చేసిన నిందితులు బండి జయచంద్ర జై (26), చెంగారెడ్డిపల్లి గ్రామం, రేణిగుంట మండలం మరియు సాంబ రమేష్ (31), సూల్లూరుపేటకు చెందినవారని గుర్తించారు.వారి వద్ద నుంచి ఒక మోటార్ సైకిల్ (ఏపీ 39 ఎల్ జెడ్ 0462), సుమారు 11 గ్రాముల వెండి గొలుసు, రియల్మీ మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు బండి జయచంద్రపై గతంలో అలిపిరి, గాజులమాండ్యం, రేణిగుంట మరియు శ్రీకాళహస్తి పోలీస్ స్టేషన్లలో బైక్ దొంగతనం, కొట్లాట కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. సాంబ రమేష్‌పైనా పలు కేసులు



ఉన్నట్లు తెలిపారు.ఈ కేసు దర్యాప్తు రేణిగుంట ఎస్డీపీవో వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి చేపట్టారు. ఈ బృందంలో సీఐ, ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ మరియు క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.కేసును త్వరగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసి సొత్తును రికవరీ చేసినందుకు ఫిర్యాదుదారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్డీపీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలు అపరిచిత వ్యక్తులతో మద్యం సేవించడం లేదా ఒంటరి ప్రదేశాలకు వెళ్లడం వంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.కేసును విజయవంతంగా ఛేదించిన పోలీస్ బృందాన్ని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

# సత్తా చాటేందుకు సన్ రైజర్స్ సిద్ధం..



వేదిక ఏదైనా సరే... ఓపెనర్లు బరిలోకి దిగితే చాలు... బౌండరీల మోత... సిక్సర్ల వర్షం... అమాంతంగా స్కోరు బోర్డు పరుగులు పెడుతుంది. ఎవరికీ సాధ్యంకాని రికార్డుల్ని తిరగరాసే సన్ రైజర్స్ హైదరాబాద్... తాజా సీజన్లో ప్రత్యర్థులకు చుక్కలు చూపించేందుకు జట్టును కూడగట్టుకుంది. తిరుగులేని విజయాలతో ప్రత్యర్థి జట్లపై సత్తా చాటబోతోంది.టీ20 వరల్డ్ కప్ పోటీల్లో భీకర బ్యాటింగ్ శైలితో ఆకట్టుకున్న ఇషాన్ కిషన్, వైబ్రేటింగ్ బ్యాటింగ్ కి మారుపేరుగా నిలిచిన అభిషేక్ శర్మ బ్యాటింగ్ శైలితో క్రికెట్ స్టేడియాలను షేక్ చేయాలని ఎదురుచూస్తున్నారు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచి చివరిదాకా ఒకటే పంథాతో అత్యధిక పరుగులు రాబట్టాలనే ఆలోచనతో బ్యాట్స్ మెన్లు మానసిక సంసిద్ధతతో బరిలో దిగి సత్తా చాటాలని ఎదురుచూస్తున్నారు. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ ప్యాట్ కమిన్స్ సారథ్యంలో సన్ రైజర్స్ జట్టు సత్తా చాటేందుకు సిద్ధమైంది. డెక్కన్ ఛార్జస్ హైదరాబాద్ గా ఉన్న ఐపీఎల్ టీమ్ కాలక్రమంలో సన్ రైజర్స్ హైదరాబాద్ గా పేరు మార్చుకుంది. 18 సీజన్లలోనూ... అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించిన సన్ రైజర్స్... ప్రతిభావంతమైన జట్టుగా ఎదిగింది. డేవిడ్ వార్నర్ కెప్టెన్సీలో ప్రత్యర్థి జట్లపై మెరుగైన ప్రదర్శన చేసి.. ఐపీఎల్ 2016 సీజన్ ట్రోఫీని చేజిక్కించుకుంది. 2018, 2024 సీజన్లలో ఫైనల్ చేరుకుని పరాజయాన్ని చవిచూసింది. సన్ రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వెన్ను గాయంతో ఉన్నాడు. దీంతో కమిన్స్ టి20 ప్రపంచకప్‌కు దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ఆరంభమయ్యేలోపు అతడు పూర్తిగా కోలుకునే అవకాశాలున్నాయి. లేకుంటే కమిన్స్ స్థానంలో కొత్త సారథి సన్ రైజర్స్ హైదరాబాద్‌ను లీడ్ చేసే అవకాశం ఉంది. కెప్టెన్సీ రేసులో ముగ్గురు ప్లేయర్ల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్‌లు కెప్టెన్సీ రేసులో ఉన్నారు. ప్యాట్ కమిన్స్ గాయం కారణంగా ఐపీఎల్ 2026కు దూరమైతే.. ఈ ముగ్గురిలో ఒకరు కెప్టెన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇషాన్ కిషన్‌కు సారథ్య బాధ్యతలు అప్పజెప్పే అవకాశం ఉందని తెలుస్తోంది. గతేడాది ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తూ ట్రోఫీ సాధించాడు. 2016లో జరిగిన అండర్ 19 ప్రపంచకప్‌లో టీమిండియా కెప్టెన్‌గా ఉన్నాడు. అప్పుడు భారత జట్టును విశ్వవిజేతగా నిలిపాడు.



# బుమ్రా ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ టీ20 ప్లేయర్

● సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్

టీ20 క్రికెట్ చరిత్రలో ఆల్‌టైమ్ అత్యుత్తమ ఆటగాడు ఎవరనే చర్చకు సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ ఆసక్తికర సమాధానమిచ్చాడు. టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ టీ20 ప్లేయర్ అని తెలిపాడు. కొత్త బంతి అయినా.. పాత బంతి అయినా చివరకు సూపర్ ఓవర్ అయినా.. బుమ్రా చేతికి బంతి ఇస్తే మ్యాచ్‌ను గెలిపిస్తాడని వివరణ ఇచ్చాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా వికెట్లు తీయగల సామర్థ్యం అతనికి ఉందని కొనియాడాడు. అయితే తనకు బౌలింగ్ చేయనంత వరకే బుమ్రా గ్రేటెస్ట్ బౌలర్ అని చమత్కరించాడు. తనతో పాటు విరాట్ కోహ్లీ, క్రిస్ గేల్ వంటి దిగ్గజ బ్యాటర్ల పేర్లు చెప్పకుండా.. డివిలియర్స్ ఒక బౌలర్‌ను ఎంచుకోవడం విశేషం. 2013 మార్చిలో టీ20ల్లోకి అరంగేట్రం చేసిన బుమ్రా.. 270 మ్యాచ్‌లు ఆడి 345 వికెట్లు తీసాడు. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరపున 95 మ్యాచ్‌ల్లో 121 తీసాడు. టీ20ల్లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరపున 145 మ్యాచ్‌ల్లో 183 వికెట్లు తీసాడు. ముంబై తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. మరోవైపు పాకిస్థాన్ మాజీ పేసర్ ఆకిబ్ జావేద్..జస్‌ప్రీత్ బుమ్రాపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. బుమ్రా విలక్షణమైన బౌలింగ్ యాక్షన్‌తోనే బ్యాటర్లకు లయ దొరకదని చెప్పిన ఆకిబ్ జావేద్.. అతన్ని మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారిఖ్‌తో పోల్చాడు. 'ఫాస్ట్ బౌలింగ్‌లో బుమ్రా ఒక ఉస్మాన్ తారిఖ్ లాంటివాడు'అని అభివర్ణించాడు. అయితే ఈ పోలికపై భారత క్రికెట్ అభిమానులు మండిపడుతున్నారు. ప్రపంచ స్థాయి పేసర్‌ను ఒక సాధారణ స్పిన్నర్‌తో పోల్చడమేంటని నెటిజన్లు మండిపడుతున్నారు.

# హాట్ ఫేవరేట్‌గా బరిలో బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో రాయల్ ఛాలెంజర్స్ టీమ్ ప్రత్యేకతను సంతరించుకుంది. క్రీజులో దిగడమే ఆలస్యం పరుగుల వరద పారించాలనే లక్ష్యంతో ఆడే బ్యాట్స్ మెన్లున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్ లోనూ అత్యుత్తమంగా రాణించాలని ఆటగాళ్లు ఉవ్విళ్లూరు తున్నారు. ఆల్ రౌండర్లతో ఆటగాళ్ల కూర్పు... జట్టు జవసత్వాలు కూడగట్టుకుని ఈ సీజన్లో రెట్టింపు ఉత్సాహంతో సత్తాచాటేందుకు సిద్ధమైంది. గత సీజన్లోనే ఆర్సీబీ సారథ్యం బాధ్యతలు విరాట్ కోహ్లీ నుంచి రజత్ పాటిదర్ అందుకున్నారు. సీనియర్ ఆటగాళ్ల సమన్వయంతో జట్టును సమర్థవంతంగా నడిపించిన పాటిదర్, ట్రోఫీ సాధన కలను సాకారం చేశాడు. గత సీజన్లో ఛాంపియన్ గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో ఒక్కొక్కరిది ఒక్కో పాత్ర పోషించారు. అందరూ అద్భుతంగా ఆటడంతో 18ఏళ్లనాటి నిరీక్షణ ఫలించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇప్పటిదాకా 18 సీజన్లలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ చేసి నాలుగుసార్లు ఫైనల్ కు చేరుకుంది. మూడుసార్లు రన్నర్ గా నిలిచింది. 2025 సీజన్ లో ఛాంపియన్ గా నిలిచింది. ఆర్సీబీ ట్రోఫీని తొలిసారిగా ముద్దాడింది. అదే ఉత్సాహంతో ఈ సీజన్లోనూ అత్యుత్తమ ప్రదర్శనతో వరుసగా రెండోసారి ట్రోఫీకోసం డిపెడింగ్ ఛాంపియన్ గా సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది. ఐపీఎల్ లో ఆర్సీబీ విలక్షణమైన జట్టుగా అవతరించింది. సరికొత్త సీజన్ లో అద్భుతమైన ఆటగాళ్లతో జట్టు సిద్ధమైంది. డిపెండింగ్ ఛాంపియన్ గా ప్రత్యర్థి జట్లతో తలపడి భారీ స్కోర్లు నమోదు చేయాలనే సంకల్పంతో ఉంది. కెప్టెన్ రజత్ పాటిదర్ తనదైన శైలితో ఆటతీరును ప్రదర్శించబోతున్నాడు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సీనియర్ ఆటగాళ్ల సూచనలు, సలహాలు తీసుకుని వ్యూహాత్మకంగా జట్టును ముందుకు నడిపించాలనే తపనతో ఉన్నారు. ఐపీఎల్ మ్యాచ్ లు ఇప్పటిదాకా జరిగిన మ్యాచులు వేరు... ఇపుడు కొత్త ఆటగాళ్లతో బరిలో దిగి ప్రత్యర్థి జట్టును ఆటకట్టించడమే ధ్యేయంగా ఆటగాళ్లు సన్నాహాలు చేస్తున్నారు. ఐపీఎల్ లో ఒక ఆటగాడు.. ఒకే ఫ్రాంఛైజీలో సుదీర్ఘ కాలం కొనసాగడంలో రన్ మెషీన్ విరాట్ కోహ్లీకే సాధ్యమైంది. ఐపీఎల్ 18 సీజన్లలో అత్యుత్తమ బ్యాటింగ్ ప్రదర్శనతో ఆల్ టైమ్ రికార్డు విరాట్ కోహ్లీ పేరుతోనే కొనసాగుతోంది. 18 సీజన్లలో 267 మ్యాచులను ఆడిన విరాట్ కోహ్లీ 8661 పరుగుల రికార్డు సొంతం చేసుకున్నాడు. అలాగే అన్ని సీజన్లలో కలిపి విరాట్ కోహ్లీ 771 బౌండరీలను చేశారు. 291 సిక్సర్లు కొట్టారు. ఐపీఎల్ కెరీర్ లో విరాట్ కోహ్లీ 8 సెంచరీలు, 63 అర్ ధశతకాలను తన ఖాతాలో వేసుకున్నారు. ప్రతి సీజన్లోనూ విరాట్ కోహ్లీ అత్యధిక స్కోరు సాధించడంలో వెనుకాడలేదు. ఈ సీజన్ లోనూ... బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇవ్వాలని విరాట్ కోహ్లీ నిర్ణయించుకున్నారు. మరోసారి ఆర్సీబీకి ట్రోఫీని అందివ్వాలనే ఉద్దేశంతో విరాట్ విశేష కృషి చేస్తున్నారు. చాలా సందర్భాల్లో విరాట్ కోహ్లీ సాధించిన పరుగులే.. ప్రత్యర్థి జట్టుపై విజయం సాధించేలా చేసింది. అత్యధిక పరుగుల ఛేదనలో విరాట్ కోహ్లీ ఆటతీరు మారిపోతుంది. క్రీజులో నిలబడి... బంతులకు, సాధించాల్సిన స్కోరు అంతరం పెరిగినపుడు కోహ్లీ విశ్వరూపం చూపిస్తారు. ఈ సీజన్లోనూ అత్యధిక పరుగుల సాధనలో సత్తా చాటాలని కోహ్లీ ప్రయత్నిస్తున్నారు. ఆటలోకి అడుగుపెట్టినప్పటినుంచి స్కోరు బోర్డును పరుగులు పెట్టించే ఆటగాళ్లు ఆర్సీబీ సొంతమైంది.

# కేకేఆర్ ఫ్రాంఛైజీతో నాది విడదీయని బంధం

● టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్



కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) ఫ్రాంఛైజీతో తనది విడదీయని బంధమని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తెలిపాడు. కేకేఆర్‌తో తనకు అదృష్టమని, కెప్టెన్‌గా, కోచ్‌గా తనకు ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టిందన్నాడు. అసలు తాను టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టడానికి ప్రధాన కారణం కేకేఆర్ అని గంభీర్ స్పష్టం చేశాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భారత్ విజేతగా నిలవడంలో హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ కీలక పాత్ర పోషించాడు. టీమ్ సెలెక్షన్ నుంచి మైదానంలో అమలు చేసే వ్యూహాల వరకు అన్నీ తానై నడిపించాడు. దాంతో ఆటగాడిగా.. కోచ్‌గా టీ20 ప్రపంచకప్ గెలిచిన ఘనతను అందుకున్నాడు. అంతేకాకుండా భారత జట్టుకు రెండు ఐసీసీ ట్రోఫీలు అందించిన ఏకైక కోచ్‌గా గంభీర్ చరిత్రకెక్కాడు.తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో భారత జట్టు కోచ్‌గా బాధ్యతలు చేపట్టడంలో కేకేఆర్ ఫ్రాంచైజీది కీలక పాత్ర అని గంభీర్ తెలిపాడు.' 7-8 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత నేను కోల్‌కతా జట్టు మెంటార్‌గా బాధ్యతలు చేపట్టాను. ఆ సీజన్‌లో కేకేఆర్ మెరుగైన ప్రదర్శన చేసి విజేతగా నిలవడంతో అప్పటి బీసీసీఐ సెక్రటరీ జై షా టీమిండియా హెడ్ కోచ్ పదవిని ఆఫర్ చేశాడు. అయితే గతంలో నాకు హెడ్ కోచ్‌గా పనిచేసిన అనుభవం లేదు. దాంతో మొదట్లో సంకోచించాను. మెంటార్‌గా ఉండటానికి, హెడ్ కోచ్‌గా ఉండటానికి చాలా తేడా ఉంటుంది. అయినప్పటికీ భారత క్రికెట్‌పై నాకు ఉన్న అనుబంధం కారణంగా ఈ సవాల్‌ను స్వీకరించేందుకు అంగీకరించాను. ఐపీఎల్ 2024 సీజన్‌లో నేను కేకేఆర్ మెంటార్‌గా బాధ్యతలు చేపట్టకపోయినా.. ఆ జట్టు టైటిల్ గెలవకపోయినా ఈ రోజు నేను టీమిండియా హెడ్ కోచ్‌గా ఉండేవాడిని కాదు. నా ఎదుగుదలకు కోల్‌కతానే ఒక ప్రధాన కారణం. కెప్టెన్‌గా.. ఇప్పుడు కోచ్‌గా కూడా కోల్‌కతా నాకు ఎప్పుడూ అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. ఆ జట్టుతో.. ఆ నగరంతో నాకు ఒక ప్రత్యేకమైన బంధం ఉంది.

# సంజూ శాంసన్ కేరళకు గర్వకారణం: సీఎం పినరయి విజయన్





**హైదరాబాద్:** టీ20 వరల్డ్ కప్ హీరో సంజూ శాంసన్ కేరళ సీఎం పినరయి విజయన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో సీఎం అధికార నివాసానికి సంజును ఆహ్వానించి పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. మోగా టోర్నీలో కీలక సమయంలో అద్భుత ఆటతీరుతో టీమిండియాకు కప్ అందించడంలో ముందున్నందుకు సంతోషంగా ఉందని, కేరళకు గర్వకారణమని కొనియాడారు. తన ఆటతో కేరళ క్రికెట్ ఆటగాళ్లకు ఆదర్శనీయంగా నిలిచారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ తరహా ప్రదర్శనతో భవిష్యత్‌లో మరిన్ని విజయాలు అందించాలని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.సంజు.. వెస్టిండీస్‌పై నాకౌట్ మ్యాచ్‌లో 89, సెమీ-ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 89, న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లో మరో 89 పరుగులు చేశాడు. మార్చి 8న న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో ఓడించి ు20 ప్రపంచ కప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది టీమిండియా. ఈ విజయంతో భారత్ సొంతగడ్డపై ు20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న మొదటి జట్టుగా, 2024లో విజయం సాధించిన తర్వాత వరుసగా టైటిల్స్‌ను గెలుచుకున్న మొదటి జట్టుగా మరియు మూడుసార్లు (2007, 2024, మరియు 2026) ట్రోఫీని అందుకున్న మొదటి జట్టుగా భారత్ నిలిచింది.సంజూ శాంసన్ టోర్నమెంట్‌లో ఐదు ఇన్నింగ్స్‌లలో 80.25 సగటుతో, 199.37 స్ట్రైక్ రేట్‌తో 27 ఫోర్లు, 24 సిక్స్‌లతో 321 పరుగులు చేశాడు. ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు.

# ప్రభాస్ ..ఫౌజీ దసరాకు పక్కా

## శరవేగంగా సాగుతున్న షూటింగ్



ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రెబల్ స్టార్ ప్రభాస్ .. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. అందులో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిస్టారికల్ వార్ డ్రామా 'ఫౌజీ' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ఈ ఏడాది దసరాకు రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అయితే, అనుకున్న సమయానికి షూటింగ్ ఫినిష్ అవడం కష్టమని, ఫలితంగా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఏది ఏమైనా సరే ఈ చిత్రాన్నివిజయదశమి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ గట్టిగా ఫిక్స్ అయ్యారట. దసరా సీజన్ టాలీవుడ్‌లో అతిపెద్ద సినిమాలకు కలిసొచ్చే సమయం కావడంతో, ఆ లోపే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హను రాఘవపూడి విజన్‌పై పూర్తి నమ్మకంతో ఉన్న మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, ఆయనకు పూర్తిగా 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చినట్లు తెలుస్తోంది. టెక్నికల్ వాల్యూస్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అనుకున్న సమయానికి అవుట్‌పుట్ తీసుకురావడమే లక్ష్యంగా టీమ్ పనిచేస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ ఏడాది జూలై లేదా ఆగస్టు లోపు షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంతో ఇమాన్వీ హీరోయిన్‌గా టాలీవుడ్‌కి పరిచయం అవుతోంది. మొత్తంగా.. ఈ సినిమాతో ప్రభాస్ మరోసారి పాన్ ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

------------

# చిరంజీవితో తప్పకుండా ఓ సినిమా చేస్తా

## ఉస్తాద్ ప్రమోషన్‌లో హరీష్ శంకర్



ఈ ఉగాదికి 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పవన్ కల్యాణ్ అభిమానుల్లో జోష్ నింపనున్నారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన తెరకెక్కించిన ఈ సినిమా 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు హరీశ్. తాజాగా ఆయన చిరంజీవి గురించి మట్లాడారు. ఈ ట్రైలర్ చూసి చిరంజీవి నాతో 20 నిమిషాలు మాట్లాడారు. డైలాగులు బాగున్నాయన్నారు. పవన్ చాలా అందంగా ఉన్నారని ఆనందంగా చెప్పారు. ఆ ఫోన్ పెట్టేశాక నాకు ఓ విషయం అర్థమైంది. చిరంజీవికి పవన్ కల్యాణ్ తమ్ముడు మాత్రమే కాదు.. కొడుకు కూడా అనిపించింది. ప్రతి షాట్ గురించి చెబుతూ ఆయన మురిసిపోయారు. నేను చిరంజీవిని చాలాసార్లు కలిశాను. ఆయనతో కొన్ని యాడ్ ఫిల్మ్‌లు తీశాను. ఆయనతో నా సినిమా ప్రాసెస్‌లో ఉంది. కచ్చితంగా మెగాస్టార్‌తో ఒక 'రౌడీ అల్లుడు', 'దొంగ మొగుడు', 'గ్యాంగ్ లీడర్' లాంటి సినిమా చేసి తీరతాను' అని హరీశ్ చెప్పారు. పవన్‌కల్యాణ్ గొప్ప వ్యక్తి. 16 ఏళ్ల కుర్రాడిగా ఉన్నప్పటినుంచే సమాజం గురించి ఆలోచించేవారు. అందుకే ప్రతి విషయం పైనా స్పందిస్తారు. రాజకీయాల్లోకి వచ్చారు కాబట్టి జాతీయ సమైక్యత, సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని అందరూ అనుకుంటారు. కానీ, ఆయన ఖుషిలో 'యే మేరా జహాఁ..' బద్రిలో 'ఐయామ్ యాన్ ఇండియన్' బాలులో 'ఇంతే ఇంతింతే సాంగ్' ఆ తర్వాత 'గుడుంబా శంకర్'లో 'లేలే లేలే ఇవ్వాళే లేలే..' ఇలా ప్రతి సినిమాలోని పాటల్లో ఆయన ఏదోఒక సందేశం ఇస్తూనే ఉన్నారు. పవన్ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే.. శ్రీశ్రీ పద్యానికి ప్యాంట్ షర్ట్ వేసి స్వాగ్ అనే ఒక ఆయువు పోస్తే అదే పవన్‌కల్యాణ్. అవతల వ్యక్తిని గౌరవించే పద్ధతి, ఒక మాట ఇస్తే దానిపై నిలబడేతత్వం. సినిమాలో సహజంగా కనిపించడం కోసం ఆయన పడే కష్టం అన్ని ఆయన గొప్పతనానికి నిదర్శనం. చిన్న డైలాగ్ కోసం కూడా రిహార్సల్స్ చేస్తారు. టైం తీసుకొని బాగా వచ్చేవరకూ ప్రాక్టీస్ చేస్తూనే ఉంటారు అని ప్రశంసించారు.

# బాలీవుడ్ అశ్లీలతపై కఠిన నియంత్రణ ఉండాల్సిందే



బాలీవుడ్ తన స్థాయిని దిగజార్చుకుంటూ, ప్రేక్షకులను ఆకర్షించడం కోసం అన్ని హద్దులను దాటేస్తోందని స్టార్ హీరోయిన్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ ఘాటుగా విమర్శించారు. చౌకబారు ట్రిక్కులతో అశ్లీలతను ప్రోత్సహిస్తున్న సినీ పరిశ్రమ తీరును దేశమంతా ఛీకొడుతున్నా, వారికి ఏమాత్రం సిగ్గు ఉన్నట్లు అనిపించడం లేదని ఆమె మండిపడ్డారు. ఇలాంటి అభ్యంతరకర ప్రదర్శనలకు చెక్ పెట్టాలంటే ప్రభుత్వం బాలీవుడ్‌పై కచ్చితంగా కఠినమైన నియంత్రణ విధించాలని, అప్పుడే ఈ అశ్లీలతకు ఎండ్ కార్డ్ పడుతుందని కంగనా గట్టిగా నొక్కి చెప్పారు.

అసలు ఈ వివాదం 'కేడీ.. ది డెవిల్' అనే కన్నడ చిత్రం కోసం రూపొందించిన హిందీ పాటతో మొదలైంది. ఈ పాటలోని సాహిత్యం పచ్చిగా, డబుల్ మీనింగ్ డైలాగులతో ఉందంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో విరుచుకుపడుతున్నారు. కేవలం సాధారణ ప్రజలే కాకుండా, ప్రముఖ గాయకుడు అర్మాన్ మాలిక్ కూడా కమర్షియల్ సాంగ్ రైటింగ్ ఇంతగా దిగజారిపోవడం బాధాకరమంటూ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తడంతో నోరా ఫతేహి నటించిన ఈ పాటను ఇప్పటికే యూట్యూబ్ నుంచి తొలగించారు. అంతేకాకుండా, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ కూడా ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని చిత్ర బృందానికి నోటీసులు జారీ చేయడం గమనార్హం.

# విడుదలకు ముందే ఓవర్సీస్‌లో ఉస్తాద్ వసూళ్ల మోత

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదలకు కేవలం రెండు రోజులే మిగిలి ఉంది. సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని అంటుతుండగా, విడుదలకు ముందు వస్తున్న అప్‌డేట్లు అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ చిత్రం సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. నార్త్ అమెరికాలో ప్రీమియర్ షోలకు ఇంకా సమయం ఉండగానే, అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా ఏకంగా 250ఖ డాలర్ల (సుమారు రూ. 2.31 కోట్లు) మార్క్‌ను దాటేసింది. ఈ ట్రెండ్ చూస్తుంటే ప్రీమియర్లతోనే భారీ వసూళ్లు ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

మరోవైపు దర్శకుడు హరీశ్ శంకర్ సినిమా ఫైనల్ అవుట్‌పుట్‌పై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ... "సినిమా ఫైనల్ వెర్షన్ చూశాను. చాలా సంతోషంగా ఉంది. అభిమానులకు కావాల్సిన మాస్ ఎంటర్‌టైన్‌మెంట్ కచ్చితంగా లభిస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. ఆయన మాటలు సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. సినిమాలో పవన్ మాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుండగా, కీలక పాత్రల్లో పార్థిబన్, గౌతమి, రావు రమేశ్ వంటి ప్రముఖ నటులు నటిస్తున్నారు. సినిమాకు సంగీతం మరో ప్రధాన బలంగా నిలుస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. దీనికి తోడు నేపథ్య సంగీతాన్ని స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ అందించడం విశేషం. ఆయన అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సన్నివేశాలను మరో స్థాయికి తీసుకెళ్తుందని చిత్రబృందం నమ్మకంగా చెబుతోంది. అలాగే, సాధారణ ప్రేక్షకులకు కూడా అందుబాటులో ఉండేలా టికెట్ ధరలను నిర్ణయించడం సినిమాకు కలిసొచ్చే అంశంగా మారింది. ఈ నిర్ణయం వల్ల ఓపెనింగ్స్ మరింత భారీగా ఉండే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పెరుగుతున్న క్రేజ్, అడ్వాన్స్ బుకింగ్స్ జోరు చూస్తుంటే 'ఉస్తాద్ భగత్ సింగ్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోంది.



# వ్యక్తిగత జీవితాలపై కెమెరాల కన్ను

## ముంబై నుంచి చెన్నైకి పాకిన జాడ్యం

## విజయ్, త్రిషల వ్యవహారంపై ఖుష్బూ



విజయ్, త్రిషల గురించి కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై నటి ఖుష్బూ మరోమారు స్పందించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో త్రిష గురించి మాట్లాడుతూ.. ఆమె చాలా హుందాగా ఉంటుందన్నారు. తెలియని వారు చేసే కామెంట్స్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. 'ప్రస్తుతం మనం ఎలాంటి రోజుల్లో ఉన్నామంటే.. ఎవరైనా తుమ్మినా వాళ్లను నిందించేస్తున్నాం. ఇది చాలా దురదృష్టకరం. నాకు విజయ్, త్రిష ఇద్దరూ బాగా తెలుసు. ముఖ్యంగా త్రిష నాకు చాలా సన్నిహితురాలు. నాకు తెలిసిన గొప్ప మహిళల్లో తను ఒకరు. ఎంతో మృదుస్వభావి అని చెప్పారు. ఇక రూమర్స్ సృష్టించేవారు, ఫొటో గ్రాఫర్లను ఉద్దేశించి ఖుష్బూ మాట్లాడుతూ.. ఈ ఫొటోగ్రాఫర్లు ప్రతిచోటా సెలబ్రిటీల వెనకపడటం అనేది ముంబయిలో చూస్తుంటాం. ఇప్పుడు ఆ సంస్కృతి చెన్నైలో కూడా మొదలవడం బాధాకరం. ఎదుటివారి వ్యక్తిగత జీవితాల గురించి కామెంట్స్ చేసేవారు.. తమ సమస్యల కంటే ఇతరుల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికే ఇష్టపడతారు. ఒకరి గురించి తప్పుగా మాట్లాడుతూ వారు ఒక రకమైన పైశాచిక ఆనందాన్ని పొందుతుంటారు. ఇలాంటి కామెంట్స్ చేసేవారిలో 99.9 శాతం మంది ఎవరో కూడా మనకు తెలియదు. అలాంటివారు చేసే వ్యాఖ్యలకు స్పందిస్తూ మన విలువైన సమయాన్ని వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను అని ఖుష్బూ అన్నారు. ఇటీవల కూడా ఖుష్బూ వీరిద్దరి గురించి మాట్లాడారు. 'ఈ వ్యవహారంతో ప్రజలకు ఏం సంబంధం ఉందో నాకు అర్థంకావట్లేదు. అది వారి వ్యక్తిగతం. దీనిని ఎందుకు పెద్ద విషయంలా చూస్తున్నారు?' అని పేర్కొన్నారు.



# పవన్ కోసం కథ కూడా వినలేదు.. పదేళ్ల నా కల నెరవేరింది: రాశీ ఖన్నా

పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో కలిసి నటించాలన్న తన చిరకాల స్వప్నం 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంతో నెరవేరిందని ప్రముఖ నటి రాశీ ఖన్నా అన్నారు. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ దశాబ్ద కాలంగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆమె, ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పలు ఆసక్తికర విశేషాలను మీడియాతో పంచుకున్నారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. "నా తొలి చిత్రం చేస్తున్నప్పటి నుంచే పవన్ కల్యాణ్ గారి స్టార్‌డమ్, పవనిజం గురించి ఎంతో విన్నాను. ఆయనతో ఒక్క సినిమా అయినా చేయాలని అప్పటినుంచే అనుకున్నాను. అందుకే హరీశ్ శంకర్ గారు ఈ అవకాశం ఇవ్వగానే, కథ కూడా వినకుండానే వెంటనే ఓకే చెప్పేశాను" అని రాశీ ఖన్నా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్‌తో పనిచేయాలనే కోరికతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం తాను ఎంతో కష్టపడ్డానని రాశీ తెలిపారు. పవన్ కల్యాణ్ గారి బిజీ షెడ్యూల్స్ కారణంగా తన డేట్స్‌ను సర్దుబాటు చేసుకున్నానని, కొన్నిసార్లు పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటల పాటు కూడా పనిచేశానని గుర్తుచేసుకున్నారు. ఈ చిత్రంలో తాను 'శ్లోక' అనే ఆధునిక యువతి పాత్రలో కనిపిస్తానని, తనపై చిత్రీకరించిన ఒక మాస్ పాట అభిమానులను ఉర్రూతలూగిస్తుందని ఆమె వివరించారు. 'గబ్బర్ సింగ్' తరహాలోనే 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా పక్కా మాస్ ఎంటర్‌టైనర్‌గా, అదే సమయంలో మంచి కుటుంబ కథాంశంతో అలరిస్తుందని రాశీ ధీమా వ్యక్తం చేశారు. ఈ సినిమాతో ప్రేక్షకులు మళ్లీ 'వింటేజ్ పవన్ కల్యాణ్'ను తెరపై చూస్తారని ఆమె అన్నారు. శ్రీలీల మరో కథానాయికగా నటించిన ఈ చిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. 2014లో 'ఊహలు గుసగుసలాడే' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన రాశీ ఖన్నా, తొలి చిత్రంతోనే విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఆ తర్వాత 'బెంగాల్ టైగర్', 'సుప్రీమ్', 'జై లవ కుశ', 'తొలిప్రేమ' వంటి విజయవంతమైన చిత్రాలతో అగ్ర కథానాయికగా ఎదిగారు. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, హిందీ చిత్ర పరిశ్రమల్లోనూ నటిస్తూ తన కెరీర్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com